# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 28 ❖ Issue - 8 ❖ June 2021



## We congratulate

# TANA

## on it's
## Successful completion of
# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

***Chowdary 'Charlie' Yalamanchili, President***

**www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com**

**(281) 444-1585 Phone • (832) 415-0333 Fax**

**4420 Cypress Creek Parkway • Houston, TX 77068**

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-28 Issue-8
June 2021

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

*Executive Vice President*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

*Immediate Past President*
**Satish Vemana**
(703) 731-8367

*Secretary*
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

*Treasurer*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Joint Secretary*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Joint Treasurer*
**Venkat Koganti**
(848) 203-2118

*Community Services Coordinator*
**Malli Vemana**
(646) 824-3349

*Cultural Services Coordinator*
**Sunil Pantra**
(248) 469-2349

*Women Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655

*International Coordinator*
**Lakshmi Devineni**
(732) 822-2493


*Sports Coordinator*
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

*Councilor-at-large*
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

*Chairman, Board of Directors*
**Harish Koya**
(203) 521-6945

*Chairman, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Regional Coordinators*
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852




**ముఖచిత్రం చిత్రకారుడు:**
**ఇళయరాజా**


TANA Election-2021 Results
12


తానా ఫౌండేషన్ ఉచిత అంబులెన్స్
18


TANA / Swetch Covid Centers
21

TANA Covid-19 Activities
22



విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ
30

తెలంగాణ పోలీసులకు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల పంపిణీ
24



నివాళి
కాళీపట్నం రామారావు
34


ఆక్సీమీటర్లు, మెడికల్ కిట్ల పంపిణీ
26


## ఇంకా...


Editorial ... 05
President Message ... 07
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 16
Medical Kits Distribution ... 27
Covid Website ... 28
నీటిశుద్ధి యంత్రం ఏర్పాటు ... 29
Tri-Cycle Donation ... 32
కథలు మిగిలేయి... కథల మాస్టారే ఇకలేరు
జంపాల చౌదరి ... 35

కథ - జీవధార
కాళీపట్నం రామారావు ... 40
కా.రా. మాస్టారి జ్ఞాపకాల్లో... ... 52
కథాసాహిత్యంపై శ్రీ కాళీపట్నం రామారావు ... 54
భీమిలీలో చలంగారి ఆశ్రమం
వంశీ పాలమారిన జ్ఞాపకాలు ... 56
కొసరిపాటల కొసరాజు
- చంద్రహాస్ ... 62
పెద్ద సినిమాలకు వాళ్లే కావాలి...
- శ్రీ అట్లూరి & జలపతి ... 70
టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలు ... 74





# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకి, అందరికీ అభినందనలు.

దాదాపు పదహారు నెలలుగా కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. అమెరికాలో ఉన్న తెలుగువారందరూ వ్యాక్సిన్ తీసుకుని త్వరలో మామూలు జీవితంలోకి అడుగు పెడతారన్న ఆశభావం వుంది.

తెలుగు కథాసాహిత్యంలో తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న కాళీపట్నం రామారావు గారు ఇకలేరన్న వార్త బాధాకరం. అందరూ అభిమానంగా పిలుచుకునే కా.రా. మాస్టారు తెలుగు కథాసాహిత్యానికి ఎనలేని సేవలు అందించారు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో వచ్చిన కథలన్నీ సేకరించి 'కథానిలయం' పేరున ఒక వ్యవస్థ నిర్మించి వాటిని డిజిటైజ్ చేసే బృహత్తర కార్యక్రమం చేసారు.

ఇలాంటివి నిజానికి యూనివర్శిటీలూ, ప్రభుత్వాలూ చెయ్యాల్సిన పనులు.

మన సాహిత్య చరిత్రని కాపాడుకోవడం, ముందు తరాలకి అందించడం అనే బృహత్తర కార్యక్రమం పాతికేళ్ల పైగా కా.రా మాస్టారు అకుంఠిత దీక్షవలనే సాధ్యపడింది. అందుకు తెలుగువారంతా ఆయనకు ఋణపడి వుండాలి.

ఈ సంచికలో కా.రా మాస్టారి ఇంటర్వ్యూలూ, ఆయనపై పలువురి అభిప్రాయాలూ, మాస్టారి కథా ప్రచురించాము. మీరందరూ తప్పకుండా చదవండి.

ఈ సంచిక ముఖచిత్రం చూడ్డానికి ఫోటోలా భ్రమ కలిగిస్తుంది. నిజానికిది ఒక పెయింటింగ్ ఇళయరాజా అనే చిత్రకారుడు గీసినది. కళని ప్రోత్సహించినపుడే అది ద్విగుణీకృతమవుతుంది, సమాజంలో మంచిలాగ. కరోనా రక్కసి ఎందరో కళాకారుల్ని మింగేసింది. ఇళయరాజా అందులో ఒకరు. ఆ గొప్ప కళాకారుడి మృతి మనందరికీ తీరని లోటు. అతని కళాత్మకతకు గుర్తుగా ఈ ముఖచిత్రం.

ఇవి కాకుండా ప్రత్యేక వ్యాసాలూ, సినిమా కబుర్లూ, తానా కార్యకలాపాల సమాచారమూ వున్నాయి.

తానా పాఠకులందరికీ 'ఫాదర్స్ డే' శుభాకాంక్షలు...



అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**



PRESTIGIOUS GATED COMMUNITY BY
INDU INFRA PROJECTS
# IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.




Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden



Yoga& Gym Hall

Member
CREDAI

INDU
INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net

## President's Message



**JAYASEKHAR TALLURI**
***President***

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ నమస్కారం!

తానాని గెలిపించడానికి ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతీ ఒక్కరికీ నా హృదయక పూర్వక ధన్యవాదాలు.

ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ శుభాకాంక్షలు.

తానా ఎన్నికలు ముగిసాయి. గెలుపు ఓటములు పక్కన బెట్టి మనమందరమూ తానా అభివృద్ధికి పాటుపడాలి. అందరినీ కలుపుకొని ముందుకు నడవాలి.

తానా ప్రతిష్టని నిలబెట్టేలా ఒకే వ్యవస్థగా కలసి పనిజేయాలని అందరినీ కోరుతున్నాను.

ఈ కోవిడ్ సంక్షోభంలో తెలుగు రాష్ట్రాలకి సహాయపడాలని 700 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, 150 వెంటిలేటర్లు హాస్పటల్స్‌కి అందజేసాము. కోవిడ్ రిలీఫ్‌కి తమ వంతు సాయం చేసిన దాతలందరికీ నా ధన్యవాదాలు.

అమెరికాలో ఉన్న మన పిల్లలకి ACT - SAT పరీక్షలకి సంబంధించి ఒక ప్రత్యేకమైన యాప్ తయారు చేయించాము. వచ్చే నెలలో అందరికీ అందుబాటులోకి వస్తుంది. ఈ యాప్ మన విద్యార్థులకి ఉపయోగపడుతుందన్న ఆశాభావం వుంది; దీన్ని ప్రతీ విద్యార్థీ వినియోగించుకోవాలని నా విన్నపం.

మీ
జయ్ తాళ్లూరి

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vemana**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*



**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Suresh Kakarla**
*Appalachian*



**Anil. C. Uppalapati**
*Capital*



**Sambaiah Dodda**
*DFW*



**Satish Chundru**
*Mid-Atlantic*



**Vijay Krishna Chilmakur**
*Midwest*




**Koteswara Rao Kandukuri**
*New England*



**Raja Kasukurthi**
*New Jersey*



**Sumanth Ramsetti**
*New York*



**Kiran Duggirala**
*North*



**Saivinodh Thotakura**
*North Central*



**Devendra R Lavu**
*North West*



**Rajanikanth Kakarla**
*Northern CA*



**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*



**Naveen Kalagara**
*Rocky Mountains*



**Kiran Gogineni**
*South East*



**Sridhar Talluri**
*South Central*



**Murali Talluri**
*South West*



**Suresh C. Kandepu**
*Southern CA*

# TANA BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021




**Niranjan Srungavarapu**
*Chairman*




**Ravi Mandalapu**
*Secretary*



**Sasikanth Vallepalli**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*




**Bhakta Balla**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*




**Sivaram Yarlagadda**
*Trustee*



**Viswanatha Nayunipati**
*Trustee*




**Rao Yalamanchili**
*Trustee*



**Venkata R Yarlagadda**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA ELECTION - 2021 - RESULTS

| | Votes Received | Elected |
|---|---|---|
| **Directors - Donor (One Position) 4 Year Term** | | |
| **Devineni, Laxmi Prasanna** | **Unanimous** | **Yes** |
| **Non-Donor Board of Director (Two Positions) 4 Year Term - 2021-2025** | | |
| Gudiseva, Vijay | 9193 | |
| **Kodali, Nagendra Srinivas** | **11116** | **Yes** |
| **Nimmalapudi, Janardhan** | **10971** | **Yes** |
| Potluri, Ravi | 9676 | |
| **Executive Committee: 2 Year Term - 2021-2023** | | |
| *Executive Vice President* | | |
| Gogineni, Sreenivasa | 741 | |
| Kodali, Naren | 9108 | |
| **Srungavarapu, Niranjan** | **10866** | **Yes** |
| *Secretary:* | | |
| **Vemuri, Sateesh Kumar** | **Unanimous** | **Yes** |
| *Treasurer* | | |
| **Kolla, Ashok Babu** | **11465** | **Yes** |
| Prabhala, Jagadish K | 9168 | |
| *Joint Secretary* | | |
| Koganti, Venkat | 9377 | |
| **Thalluri, Murali** | **11277** | **Yes** |
| *Joint Treasurer* | | |
| **Maddineni, Bharath** | **11058** | **Yes** |
| Pantra, Sunil | 9621 | |
| *Council-at-Large* | | |
| **Konidala, Lokesh** | **Unanimous** | **Yes** |
| *International Coordinator* | | |
| **Vadlamudi, Venkata Hiteshwar** | **Unanimous** | **Yes** |
| *Community Service Coordinator* | | |
| Kakarla, Rajanikanth | 9571 | |
| **Kasukurthi, Venkata (Raja)** | **11094** | **Yes** |
| *Cultural Service Coordinator* | | |
| Tummala, Satish | 9216 | |
| **Tunuguntla, Sirisha** | **11451** | **Yes** |
| *Women Services Coordinator* | | |
| Duvvuri, Chandini | 9558 | |
| **Katiki, Uma R.** | **11153** | **Yes** |
| *Sports Coordinator* | | |
| Uppalapati, Anil Choudary | 9259 | |
| **Yarlagadda, Shashank** | **11420** | **Yes** |

## Regional Representatives

| | | | |
|---|---|---|---|
| New York: | **Musunuru, Dilip Kumar** | **Unanimous** | **Yes** |
| Capital: | **Vuyyuru, Srinivas** | **Unanimous** | **Yes** |
| Appalachian: | **Panchumarthi, Nagamalleswara** | **Unanimous** | **Yes** |
| Southeast: | **Meesala, Venkata Ramana** | **Unanimous** | **Yes** |
| North: | **Gogineni, Srinivas** | **Unanimous** | **Yes** |
| South Central: | **Yarlagadda, Kishore** | **Unanimous** | **Yes** |
| SouthWest: | **Gummadi, Ratna Prasad** | **Unanimous** | **Yes** |
| Southern California: | **Cherukuri, Prathap** | **Unanimous** | **Yes** |
| Northern California: | **Thota, Ram Babu** | **Unanimous** | **Yes** |
| Northwest: | **Bhogavalli, Padma** | **Unanimous** | **Yes** |
| Rocky Mountains: | **Kommineni, Sarit** | **Unanimous** | **Yes** |
| Ohio Valley : | **Vadlamudi, Ravi Chandra** | **Unanimous** | **Yes** |
| New Jersey: | Addanki, Sri Padmalakshma | 371 | |
| | **Vasireddy, Vamsi Krishna** | **706** | **Yes** |
| Mid Atlantic: | Jasty, Sashidhar | 291 | |
| | **Koganti, Sunil Kumar** | **535** | **Yes** |
| Midwest: | **Cherukuri, Hanumantha Rao** | **446** | **Yes** |
| | Kommalapati, Sridhar Kumar | 373 | |
| DFW: | **Kommana, Sateesh** | **1280** | **Yes** |
| | Tripuraneni, Dinesh | 695 | |
| North Central: | **Bollineni, Sai** | **240** | **Yes** |
| | Yarlagadda, Srimannarayana | 130 | |

## Foundation Trustee (Non-Donor) 4 years term (five positions) 2021-2025

| | | |
|---|---|---|
| **Gogeneni, Kiran** | **11085** | **Yes** |
| **Gude, Purushothama Chowdary** | **10774** | **Yes** |
| **Maddineni, Vinay Kumar** | **10614** | **Yes** |
| Mandalapu, Ravi Kumar | 9026 | |
| Manne, Satyanarayana | 9184 | |
| **Oruganti, Srinivas** | **10819** | **Yes** |
| **Polavarapu, Srikanth** | **11322** | **Yes** |
| Surapaneni, Raja | 9618 | |
| Yadana, Varaprasad | 8302 | |
| Yenduri, Srinivas | 9416 | |

## Foundation Trustee (Donor) 4 years term (two positions) 2021-2025

| | | |
|---|---|---|
| Amirineni, Kiran | 48 | |
| **Garapati, Vidyadhar** | **54** | **Yes** |
| Nalluri, Prasada Rao | 49 | |
| **Vallipalli, Sasi Kanth** | **64** | **Yes** |

Congratulations

# TANA 2021-23 TEAM



**Laxmi Devineni**
*Board of Director*



**Nagendra Srinivas Kodali**
*Board of Director*



**Janardhan Nimmalapudi**
*Board of Director*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashokbabu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Council-at-Large*



**Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Raja Kasukurthi**
*Community Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma R. Katiki**
*Women Services Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Kiran Gogineni**
*Foundation Trustee*




**Purushothm Chowdary Gude**
*Foundation Trustee*



**Vinay Kumar Maddineni**
*Foundation Trustee*



**Srinivas Oruganti**
*Foundation Trustee*



**Srikanth Polavarapu**
*Foundation Trustee*



**Sasikanth Vallipalli**
*Foundation Trustee*

# Vadilal

## Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________________

Email Address:_____________________________ Phone:_____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ________________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***


Enjoy Araku
Boomi Instant Coffee
Arabica Beans from Araku Valley
Award Winning Beans
Quality Highly Ranked by
Specialty Coffee Association
No Chicory. 100% Pure Coffee
Tastes like Filter Coffee
Available at your local Indian stores.
araku
boomi
instant
coffee
boomi
100 % natural
araku
boomi
instant
coffee
Net Weight 3.50 oz (100 g)
wecare@boomicoffee.com
boomicoffee.com

# నారాయణపేట జిల్లాకు తానా ఫౌండేషన్ తరపున ఉచిత అంబులెన్స్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన నారాయణ పేట జిల్లాకు తానా ఫౌండేషన్ ఉచిత అంబులెన్స్‌ను సమకూర్చింది. తానా ఫౌండేషన్ తరపున అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలోని ప్రవాసాంధ్రులు దాదాపు 17,000 డాలర్ల ఫండ్స్ సేకరించి జిల్లాకు అంబులెన్స్‌ను బహూకరించారు.




మే 24న జిల్లా ఆసుపత్రిలో కలెక్టర్ డి. హరిచందన జెండా ఊపి ఉచిత అంబులెన్స్‌ను సేవలను ప్రారంభించారు. కోవిడ్ సోకినవారిని ఆసుపత్రికి తరలించడానికి, కోవిడ్‌తో మరణించిన వారిని తరలించడానికి తానా ఫౌండేషన్ జిల్లాకు ఉచిత అంబులెన్స్‌ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా॥ చేతన, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు. తానా ఫౌండేషన్ ప్రతినిధులకు డి.ఎం.హెచ్.ఓ. జయచంద్రమోహన్ కృతజ్ఞతలు తెలిపారు.





**HARI CHANDANA DASARI, I.A.S.,**
**Collector & District Magistrate**
Narayanpet District

Office of the District Collector,
Narayanpet District.

Date 25-05-2021

To
TANA Foundation, USA

Sub: Your donation of Ambulance to our District hospital - Reg

I wish to place on record heartfelt appreciation on behalf of Narayanpet district administration and its populace, for your fortuitous and timely donation of Ambulance to the district hospital.

The Ambulance is apt and a critical requirement during the 2nd wave of the COVID-19 pandemic. The donation from TANA foundation will enable us to provide higher grade of Medicare not just during COVID but for other serious ailments in the long run too. It also saves critical time in transporting serious patients, and providing immediate care required. As a newly formed rural district.

We are thankful for the kind gesture from your foundation and look forward towards your continued support in future.

With best Regards,

(Smt. Hari Chandana Dasari, I.A.S.,)
Collector & Dist Magistrate,
Narayanpet.



# TANA / Swecha Covid Centers











Sasikanth Vallepalli of TANA Foundation in collaboration with Kiran Kumar of Swecha opened up 2 Covid Isolation Centers in Vijayawada and Hyderabad totaling to 120 beds.

As most of the population (Working class) lives in Single Bed room homes or with common toilets, Isolation became huge challenge and spread is fast for them. Apart from need of Food and Medications, they can't isolate them. The centers are accepting and treating patients whose severity levels are Low to Medium.

TANA, Sasi Kanth Vallipalli & Friends are providing Basic Medications, Hygienic Food, Staff Salaries, Oxygen Concentrators, Oxygen Cylinders and Maintenance costs of Isolation Centers. The centers are equipped with staff nurses, cooks and doctors monitoring on probono basis.








5-LITER OXYGEN CONCENTRATOR
సుందరయ్య విజ్ఞాన కేంద్రం
కోవిడ్ ఉచిత ఐసోలేషన్ సెంటర్
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్
SUNDARAYYA VIGNANA KENDRAM
COVID FREE ISOLATION CENTRE





# TANA Covid-19 Activities




As part of Covid-19 second wave relief activities, TANA procured 268+90+208+30 Oxygen Concentrators and distributed across the A.P & Telangana districts.

After crossing all hurdles in shipping logistics, our first batch of 268 Oxygen concentrators reached India last week and they are being distributed to identified beneficiaries from TANA under the supervision of Redcross A.P. and Telangana.

Second procurement of 90 units reached India last month and were distributed to 3 villages in A.P. inorder to set up covid-19 clinics sponsored by Praveen Thummala, D. Raja Reddy and Mandava Bharghav.

Third procurement of O2 concentrators will reach india in this week along with 60 Ventilators donated by Dr. Raja Talluri which we will provide update soon.

We are providing the instructions to use the units along with necessary accessories so that they will be sanitized and used for needy patients.

Any charity program is not possible without donors help. Our special thanks to all generous donors who made this possible to cater the assistance to many needy families in difficult times.

TANA team is working tirelessly to acquire the relief supplies at short notice and deliver them to all the crisis regions in telugu states as quickly as possible, despite the difficult conditions caused by the pandemic.












Special thanks to TANA Foundation leadership and TANA team who have been coordinating the Oxygen Concentrators procurement and shipping by Sirisha Tunuguntla, Chandu Gorrepati, Suresh Kakarla, Sasikant Vallepalli, Srini Lavu and all other team members who made this possible.

Our sincere gratitude to Red Cross India A.P. State Chairman Dr. Sridhar Reddy and their team who supervising the medical kits, O2 concentrators distribution to different locations on time as needed.

Our thanks to Madhu Mareedu from ITServe and Sunil Savili for helping from outside. Also many thanks to Srinadh Kurra, Suresh Chandra and Kiran from GreenKo Hyderabad for helping with customs clearance to our units.

We were able to get free shipping from UPS in this tough time as well. Our gratitude from TANA to UPS for their generosity in assisting with shipping at no cost.

Thank you and we look forward to serving more needy with all your help and support.

# తెలంగాణ పోలీసులకు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను పంపిణీ చేసిన తానా, హైదరాబాద్ ఈస్ట్ రోటరీ క్లబ్ ప్రతినిధులు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా-తానా గత 40 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల్లో ఇబ్బందులున్న వారికి సహాయ సహకారాలను అందిస్తోంది. కరోనా సెకండ్ వేవ్ దృష్ట్యా వివిధ ఆస్పత్రులకు 600 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను పంపిణీ చేసింది. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్, తానా కలిసి ఈ సహాయక చర్యల్లో పాల్గొంన్నాయి. జూన్ 9న తానా, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ సంస్థలు కలిసి 6 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను తెలంగాణ పోలీసులకు బహుమతిగా ఇచ్చాయి. కరోనా కాలంలో పోలీసు విభాగం వారు చేస్తున్న సేవలకు బహుమతిగా ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమానికి సైబరాబాద్ సీపీ సజ్జన్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్ తానా ప్రతి నిధులకు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ ప్రతి నిధులకు






ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలం లోనూ ఇదేరకమైన సేవాభావంతో ఈ సంస్థలు పని చేయాలని సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత్‌కు సంబంధించిన తానా ట్రస్టీ శ్రీనాథ్ కుర్రా ఈ సందర్భంగా పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. కరోనా మహమ్మారిలోనూ పోలీసులు చాలా సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారని, కరోనా కట్టడిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నా రని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో మాస్కులు, శానిటైజర్లు, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేషన్లను పంపిణీ చేయ డానికి ముందుకు వచ్చిన తానా సభ్యులకు, యూఎస్ దాతలకు శ్రీనాథ్ కుర్రా ధన్యవాదాలు తెలిపారు.

రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షుడు వై.వీ. గిరి మాట్లాడుతూ... భారత్‌లో పోలియో నిర్మూలనకు తాము చేస్తున్న కృషిని












భారత ప్రభుత్వం గుర్తించిందని, ఈ నేపథ్యంలోనే దేశంలో వ్యాక్సినేషన్ అమలు చేయడంలోనూ తమ మద్దతు కోరిందని పేర్కొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్‌కు 5 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను ఇవ్వడానికి ముందుకు వచ్చిన తానా నాయకత్వానికి తానా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సీవీ సుబ్బారావు కృతజ్ఞతలు ప్రకటించారు. అంతేకాకుండా మరో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను యూఎస్‌లో ఉన్న తన స్నేహితుడి ద్వారా ఇప్పించడానికి ముందుకు వచ్చిన పంకజ్ దివాన్‌కు కూడా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సీవీ సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు.

# తానా ఆధ్వర్యంలో ఆక్సిమీటర్స్, మెడికల్ కిట్ల పంపిణీ




తానా వారి సౌజన్యంతో బండి నాగేశ్వరరావు, సామినేని నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, మాటూరుపేట ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పనిచేసే వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌కి కరోనా పాజిటివ్ పేషెంట్‌ల కొరకు ఉచిత మందుల కిట్లు వైద్య సిబ్బందికి ఆక్సిమీటర్లు గ్రామాల పరిధిలో ఉపయోగించడానికి మే 27వ తేదీన అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, వాసిరెడ్డి అర్జునరావు, నెల్లూరు రవి, మాదాల రామారావు, చిలువేరు బుచ్చిరామయ్య, ఆరోగ్య పర్యవేక్షకుడు భాస్కరరావు, మరియారాణి, సిహెచ్‌ఓ సుభాషిణి, ఆరోగ్యమిత్ర రాఘవ, సిబ్బంది పాల్గొన్నారు.







తానా వారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైరా మండలం గొల్లపూడి ఆరోగ్యకేంద్రం వద్ద సామినేని నాగేశ్వరరావు అధ్యక్షతన మేడూరి మోహన్‌రావు కరోనా పేషెంట్‌ల కొరకు మెడికల్ కిట్స్, పల్స్ మీటర్లను 40 మందికి ఇవ్వడం జరిగినది. సేవాదృక్పథంతో మాకు సహకరించిన తానావారికి గొల్లపూడి గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతూ గ్రామానికి మరెన్నో సేవా కార్యక్రమాలతో సహకరిస్తారని ఆశిస్తున్నాము.

# Medical Kits Distributions

As part of Covid-19 second wave relief activities, TANA in association with Red Cross India extended the support to distribute 20000 isolation medical kits across A.P & Telangana.

We so far distributed 20000 kits in both Telugu states (Andhra and Telangana) of India. TANA also providing different types of assistance with medications, doctor's guidance and hospital beds. This is intended to meet as many different aids needs as possible in the crisis region.

TANA team is working tirelessly to acquire the relief supplies at short notice and deliver them to the crisis region as quickly as possible, despite the difficult conditions caused by the pandemic.

Our special thanks to all generous donors who made this possible to cater the assistance to many needy families in difficult times. Our sincere gratitude to Red Cross India A.P. State Chairman Dr. Sridhar Reddy and their team who provided the medical to different locations on time as needed and TANA Medical kits TANA EC members Sirisha Tunuguntla, Sumanth Ramisetti ,Raja Kasukurthi and all others for coordinating the effort.

Special thanks to below TANA donors/ fundraisers/distribution logistics coordinators towards Medical Kits distribution drive:




Foundation chair Niranjan Shrungavarapu, Foundation Treasurer Sasikanth Vallepalli, Foundation Trustee Ravi Samineni, Raja Kasukurthi, Sumanth Ramisetti, Murali Talluri, Suresh Kakarla, Ram Chowdary Upputuri, Gopala Seelam, Chandrika Ponnuru, Venkat Kurra, Srini Patcha, Suresh Mittapalli, Sridhar Talluri, Srinivas Oruganti, Johnny Nimmalapudi, Sampath Namburi, Srikanya Satyavarapu and others.

*Medical Kits dashboard*

**https://www.weserve4covid.com/kits-delivery-information/**

## యువత ప్రతిభకి పట్టం

*మన పిల్లలు ఎందరో అనేక రంగాలలో అసాధారణ ప్రతిభా పాటవాలని ప్రదర్శిస్తున్నారు. ఇటువంటి అసాధారణ ప్రతిభావంతులెవరైనా మీకు తెలిస్తే దయచేసి మాకు తెలియచెయ్యండి. తానాపత్రికలో పరిచయం చేద్దాము. **Please email to editor@tana.org***

# Covid Website

The last one year has been a difficult time for everyone because of the Covid pandemic. The unforeseen nature of this situation has left everyone helpless and clueless when in time of need.

But that need not be the case anymore, TANA introduced new Covid help website which is in use:

**http://www.weserve4covid.com**


This is an all-inclusive website having information about resources like:

- available hospital beds
- ambulance
- covid-test centers
- vaccination centers
- oxygen suppliers
- quarantine centers
- plasma and blood donors

Also have a HELP button in case of emergency, which will ensure an immediate response on Whatsapp.

A special dashboard option has been made to depict all the information related to covid-19 relief activities from TANA.

Special thanks to Foundation Chairman Sri Niranjan Shrungavarapu, Board Chairman Sri Harish Koya, Foundation Treasurer Sri Sasikant Vallepalli, EVP Sri Anjaiah Lavu and all leadership, committees. Special thanks to the execution team from TANA Sirisha Tunuguntla, Suresh Kakarla, Rajesh Yarlagadda, Sridhar Goranti, Nookesh and many other TANA India youth helpline volunteers to name few Pavan, Charan, Nikhila Boppana, and others for building the website and data loading with help of many other NGOs resources across India.



# నీటిశుద్ధి యంత్రం ఏర్పాటు

ప్రస్తుత విపత్కర పరిస్థితులలో ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రధాన సమస్య. గ్రామీణ ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా వారి త్రాగునీటి మీద ఆధారపడి ఉంది. చాలచోట్ల శుభ్రమైన త్రాగునీరు దొరకటం దుర్లభంగా ఉంది. ఇటువంటి ఇబ్బందులను గ్రహించి గ్రామీణప్రజలకు శుభ్రమైన త్రాగునీరు అందించాలన్న తపనతో, తానా ఫౌండేషన్ ట్రస్టీ సామినేని రవి, తానా & సామినేని వ్యాజ్యయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా, మాటూరుపేట గ్రామంలో తమ స్వంత స్థలంలో సుమారు 6 లక్షల రూపాయల విలువజేసే నీటిశుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిని మే 28న రవి తల్లిదండ్రులైన సామినేని నాగేశ్వరరావు, రాధమ్మ దంపతులు ఆ నీటిశుద్ధి యంత్రాన్ని ప్రారంభోత్సవం చేసి మాటూరుపేట గ్రామప్రజలందరికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించగలిగారు.

మాటూరుపేట గ్రామ ప్రజలందరూ సామినేన రవి, ప్రెసిడెంట్ జయ తాళ్లూరి, ఫౌండేషన్ ఛైర్మెన్ నిరంజన్ శృంగవరపు మరియు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




GANGA - KMM - 9848197598



## తానా ఆదరణ

# విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల బహుకరణ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, మరియు సామినేని ఫౌండేషన్ ఆధ్వరంలో 2.5 లక్షల రూపాయల విలువచేసే ఐదు ల్యాప్‌టాప్‌లను ఐదుగురు నిరుపేద విద్యార్థినులకు అందజేసారు. ఖమ్మంలోని రెస్ట్ ఇన్ హోటల్లో ఖమ్మం ఎసిపి రామాంజనేయు ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో వాటిని విద్యార్థులకు అందజేసారు. మనదేశ సంస్కృతి సాంప్రదాయాలను అందరూ పుణికి పుచ్చుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని అయిన విద్యార్థులకు సూచించారు. పేదరికం చదువుకు అడ్డంకి కాదు పెద్ద మనసుతో సాయం చేసిన తానా వారి చేయూతతో మరింతగా ఎదగాలి అన్నారు. అమెరికాలో స్థిరపడ్డ సామినేని రవి, తానా చేయూత సమన్వయకర్త శశికాంత్ వల్లేపల్లి చొరవతో వికలాంగులకు, విద్యార్థులకు, కొవిడ్ 19 బాధితులకు మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తున్నట్లు సామినేని ఫౌండేషన్ అధ్యక్షులు సామినేని నాగేశ్వరరావు అన్నారు. తారా సహకారంతో కోటి రూపాయల రూపాయల విలువైన మెడికల్ సామగ్రి త్వరలో జిల్లా చేరనున్నది అని తానా ఫౌండేషన్ ఇండియా ట్రస్టీ, పసుమర్తి రంగారావు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లి దండ్రులు తమకు అందని ద్రాక్షగా ఉన్న లాప్‌టాప్ తానా దాతల సాయంతో అందుకోవడం లాక్‌డౌన్ వల్ల అసలే పనులు లేక సతమతమవుతున్న తమ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువు కొనసాగుతోంది అని దాతల సాయానికి, తానా అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి, చైర్మన్ నిరంజన్









శృంగవరపులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 2టౌన్ సి.ఐ. కరుణాకర్, రెస్ట్ ఇన్ హోటల్ శ్రీధర్ మైనేని, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షుడు బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వర్ రావు, దొడ్డపనేని కృష్ణరావు, వాసిరెడ్డి అర్జునరావు పాల్గొన్నారు.



## TANA Aadharana Donated Battery Operated Tri-cycle

Kadam Laxman Rao is a 10th grade student from Vippalamadaka village, Wyra Mandal, Khammam district. After two months of his request, with the help of the Donors Prasanna Adusumilli , Vamsi Vasireddy, Ravi Potluri, Sankar Ravula, Siva Krishna Mandalapu, Shashank Yarlagadda TANA was able to fulfill his dreams.

Thanks to Nag Eswar, Nageswara Rao Samineni, Rangarao Pasumarthi for arranging this program and handed over the battery operated tri-cycle.






# Oxygen Concentrators Donation




Two oxygen concentrators were donated to CR foundation by Telugu Association of North America (TANA)today. They were handed over at CR Foundation, Home for Aged in the presence of Dr K. Narayana President, CR foundation, by Sri Sreenath Kurra, TANA Trustee in India. Smt. Dr K Rajani, director, health centre, Sri V. Chennakesava Rao, Treasurer, and Sri Rajender Rao, Home Committee Member, CR Foundation participated. Dr. K. Narayana thanked TANA and its President Jay Talluri for their kind contribution to CR Foundation.

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**



## నివాళి






# కథల మాష్టారు
# కాళీపట్నం రామారావు

ఎక్కడ పుట్టిన కథ అయినా ఆయన 'నిలయా'నికి చేరాల్సిందే! ఆయన కథల మాస్టారు, ఆయన నిలయమేమో కథలకు కాణాచీ. ఇంతలా తెలుగు సమాజంతో 'కథల అనుబంధం' అల్లుకున్న ప్రసిద్ధ సాహితీవేత్త కాళీపట్నం రామారావు తన 97వ ఏట జూన్ 4న సెలవంటూ వెళ్లిపోయారు. కారా మాస్టారుగా ప్రసిద్ధి చెందిన కాళీపట్నం వెంకట సూర్యరామ సుబ్రహ్మణ్యేశ్వరరావు యజ్ఞం కథకుడిగా పాఠకులకు, కథానిలయం శిల్పిగా సాహితీ అభిమానులకు ప్రేరణ నందించారు.

కారా మాస్టారు 1924 నవంబరు 9న శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం మురపాక గ్రామంలో జన్మించారు. మురపాకలో ప్రాథమిక విద్యను, శ్రీకాకుళంలో ఎస్ఎస్ఎల్సీ పూర్తిచేశారు. భీమిలీ పట్నంలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా శిక్షణ పొంది, విశాఖపట్నంలోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో 1948లో గణిత ఉపాధ్యాయునిగా 1948లో చేరి, 1979లో ఉద్యోగ విరమణ చేశారు. 1970 నుంచి 1972 వరకు విప్లవ రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యునిగా కొన సాగారు.

1943లో చిత్రగుప్త పత్రికలో ప్లాట్‌ఫారామో కథ వచ్చింది. అచ్చయిన తొలికథ ఇదే. అయితేగియితే, వెనుకచూపు, నిజమే అయితే, భాయిజాన్ వంటి కథలు 1949-50 మధ్యకాలంలో రచించారు. 1964-67 మధ్యకాలంలో నేనెందుకు, తీర్పు, యజ్ఞం, మహాదాశ్వీరచనం కథలు మంచిపేరు తెచ్చాయి. 1967-70 మధ్యలో వీరడు-మహావీరుడు, భయం, 1970-72లో శాంతి, చావు, జీవధార, కుట్ర మొదలైన కథలు రాశారు.

రాసిన కథలు తక్కువే అయినా ప్రతిదీ ఒక సంచలనమే. 1995లో యజ్ఞంతో తొమ్మిది కథా సంపుటానికి కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. పురస్కారాల ద్వారా వచ్చిన నగదుతో 1997లో కథానిలయం ఏర్పాటుచేశారు. 800 పుస్తకాలతో ఏర్పాటైన కథానిలయంలో ప్రస్తుతం 450కి పైగా పత్రికాశీర్షికలు, 20,500 సంచికలు, 11,576 పుస్తకాలు, 414 సంకలనాలు, 2213 సంపుటాలు, 105 వ్యాస సంకలనాలు, 67 ఆత్మకథలు ఉన్నాయి.



# కథలు మిగిలేయి...
# కథల మాస్టారే ఇకలేరు!

❖ జంపాల చౌదరి

**'నాకు తెలిసిన ప్రపంచసాహిత్యంలో రామారావు గారిలా కథ చెప్పేవాళ్లు ఎంతోమంది లేరు.'**

***-వెల్చేరు నారాయణరావు, 1986***


కబురు తెలిసినప్పటినుంచీ మనసును, బుద్ధిని ఒక మెత్తటి బాధ కమ్మేసింది. ఒక కుటుంబపెద్దని, స్వంత మనిషిని కోల్పోయిన బాధ. ఇది నా ఒక్కడి బాధేకాదు; అసంఖ్యాకమైన తెలుగు కథాప్రేమికుల సామూహిక బాధ.

రచయితగానూ, వ్యక్తిగానూ నేనూ, మరెంతో మంది ఎంతో ఆరాధించి, గౌరవించి, అభిమానించి, ప్రేమించి, మాస్టారు అని ఆత్మీయంగా పిలుచుకునే కథల మాస్టారు శ్రీ కాళీపట్నం రామారావు మనల్ని విడచి వెళ్లిపోయారు అన్న వార్త విన్న దగ్గరనుంచి ఈ బాధ అలలు అలలుగా పైకి ఉబుకుతూనే ఉంది. మరి, దాదాపు యాభయ్యేళ్లగా తెలుసునను కుంటున్న మనిషి ఇక లేడంటే బాధగా ఉండదూ?

మెడిసిన్ మూడో సంవత్సరం చదువుతున్నప్పుడు, చదువుకోవటానికి ఏమైనా పుస్తకాలున్నాయా అని అడిగితే, మా శోభక్క, కారా కథల పుస్తకముంది, చదివావా అని అడిగింది. నేను కారా అన్న పేరు వినటం అదే మొదటిసారి.

కాళీపట్నం రామారావు అనే రచయిత శ్రీకాకుళం జిల్లా మురపాకలో పుట్టి, వైజాగ్‌లో లెక్కల మాస్టారుగా పని చేస్తున్నారని, ఆయనను కారా అనీ, కారా మాస్టారు అనీ పిలుస్తారనీ, ఆయన విప్లవ రచయితల సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్నారని ఆ తర్వాత తెలిసింది.






మా శోభక్క ఇచ్చిన యజ్ఞం అనే చిన్న పుస్తకంలో మూడు కథలు ఉన్నాయి: యజ్ఞం అనే పెద్దకథ ఒకటి, ఒక చిన్న కథ (తీర్పు అనుకుంటాను), ఇంకో పెద్ద కథ (ఆర్తి). ఆ కథలు చదవగానే ఒకరకమైన ఉన్మాద స్థితి ఒక కొత్త ప్రపంచాన్ని, ఒక కొత్త ఆలోచనా విధా నాన్ని మొదటిసారి చూసినప్పుడుండే మానసికస్థితి అది. అప్పటినుంచి ఇప్పటివరకు లెక్కపెట్టలేనన్ని సార్లు చదివాను ఆ కథల్ని.

వస్తుపరంగా, శైలిపరంగా అంతకుముందు నేను చదివిన కథలకన్నా విభిన్నంగా ఉండటం ఒక ఎత్తైతే, ఈ కథల వెనుక, ఈ కథల్ని మించిన సామాజిక సత్యం ఉన్నదన్న స్పృహ ఇంకో ఎత్తు. ఈ రచయిత ఏం చెప్తున్నాడు ఈ కథలో అన్న అన్వేషణ ఈ కథల్ని, ముఖ్యంగా యజ్ఞం కథని అనేకసార్లు చదివించింది. వేల్చేరుగారొకసారి అన్నట్టు, ఈ కథలు ఒక్కసారి చదవ గానే మొత్తం అర్థం అయిపోవు; ఒక్కో పొరనీ తొలచిన కొద్దీ కొత్త విషయాలు బయటపడుతూ ఉంటాయి.

ఈ పుస్తకం నేను చదవటమే కాదు, కాలేజీలో చాలామంది మిత్రులతో చదివించాను. అప్పల రాముడు తన అప్పుని అప్పు ఎందుకు కాదంటు న్నాడు, సీతారాముడు కొడుకుని చంపటం ఏం చెప్తుంది అన్న విషయాలమీద సంభాషణలలో కాలేజీ రోజుల్లో ఎన్ని గంటలు గడచిపోయాయో. యజ్ఞం కథని చదివిన మిత్రుల ప్రశ్నలకు సమాధానంగా ఆ రోజుల్లో నేనొక పెద్ద వ్యాఖ్యానం రాశాను; పుస్తకంతో పాటు ఈ నోట్సు కూడా మిత్రులమధ్య తిరుగుతూ ఉండేది. రంగనాయకమ్మ యజ్ఞం కథను విమర్శించి నప్పుడు పెద్ద దుమారమే చెలరేగింది; తెలుగు సాహిత్యచరిత్రలోనే అపూర్వంగా ఈ కథ మీద వ్యాసా లతో రెండు పుస్తకాలు వచ్చిన విషయం సాహిత్య ప్రియులకు తెలుసు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో కన్యాశుల్కంతో సమమైన స్థానం యజ్ఞం కథది అని నా అభిప్రాయం.

అయితే యజ్ఞం నేను మొట్టమొదట చదివిన కారా కథకాదు. కారా అన్న పేరు తెలీకపోయినా, అంత కంటే చాలా యేళ్లముందే, ఒక యువ దీపావళి సంచికలో భయం కథ, ఆంధ్రజ్యోతి వారపత్రికలో నో రూమ్ కథ చదివాను. ఇప్పటికీ భయం కథ మొదటి సారి చదువుతున్నప్పుడు కలిగిన ఉద్వేగమూ, విషాదమూ నా మనసులో బలంగానే ఉన్నాయి. ఈ కథలు రాసింది కారా అనబడే కాళీపట్నం రామారావు అని తెలిసిన తరువాత, ఆయన కథలు వెతికి మరీ చదవటం ప్రారంభించాను.

కారా కథారచనలో రెండు దశలున్నాయని ఆయన రచనలు చదివిన వారికి తెలిసిందే. నలభై లలో వ్యక్తిగత, కుటుంబ సంబంధాల కథలు రాయటం మొదలుపెట్టిన రామారావుగారు 1955 తర్వాత కొన్నాళ్లపాటు కథలు రాయలేదు. తనకిష్టమైన కథల్లాంటివాటిని తాను రాయలేకపోవటం వల్ల కథలు రాయటం మానేశానని అప్పుడు చెప్పుకున్నారు.

రావిశాస్త్రితో సాన్నిహిత్యం, మార్క్సిస్టు తాత్వికత తో పరిచయం ఆయన ఆలోచనాపరిధిని విస్తృతం చేయటంతో తనకిష్టమైన విధంగా కథలు వ్రాయటం, 1964లో తీర్పు కథతో, మళ్లీ మొదలుపెట్టారు. ఆ తర్వాత ఎనిమిదేళ్లలో 18 గొప్ప కథలు రాశారు ఇవాళ మనం మాస్టారి సిగ్నేచర్ కథలుగా చెప్పుకునే యజ్ఞం, ఆర్తి, చావు, హింస, నోరూమ్, భయం, శాంతి, జీవధార, వీరడు-మహావీరడు వంటి కథలన్నీ ఈ కాలంలో రాసినవే.

ఈ రెండో దశలో రాసిన కథలలో, కౌటుంబిక, మానవిక సంబంధాలతోపాటు, సామాజికచిత్రణ, విశ్లేషణ ముఖ్యమైన విషయాలైనాయి; ఒక ప్రాంతానికి

పరిమితం కాకుండా, అవి విశ్వజనీనమైనాయి. దీనికి తోడు, మాస్టారు కథ చెప్పే పద్ధతి విశేషమైనది, క్లిష్టమైనది. ఈ కథలు ఒక క్లిష్ట పరిస్థితి (క్రైసిస్) చుట్టూ తిరుగుతాయి. కథలో ఇద్దరు ముగ్గురు పాత్రధారులు వాచ్యంగా ఏదో చెప్తారు, కాని అది కథకుడి కంఠం కాదు. ఆయన చెప్పేది అంతకన్నా ఎక్కువే ఉంటుంది; అదేమిటో మనకు చూచాయగా తెలుస్తూనే ఉంటుందిగాని, మనం కొద్దిగా లోతుకుపోతేకాని దాని అంతుచిక్కదు. ఈ కథలు జరిగే ప్రాంతాలు, అందులో పాత్రలూ, వారి మాటతీరూ, చేతలతీరు ఈయనకి బాగా పరిచయం. దాంతో ఎంతటి నాటకీయమైన సంఘటనయినా సహజంగా కనిపింపచేసే కిటుకు ఆయనకు తెలుసు. అందుకే ఇన్నేళ్ల తర్వాత కూడా ఈ కథలు చదివిస్తున్నాయి, చర్చలకు దారి తీస్తున్నాయి.

గొప్ప కథలను రాయటంతోనే మాస్టారి కథాసేవ ఆగిపోలేదు. తెలుగులో ప్రచురించిన కథలన్నీ ఒక చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో శ్రీకాకుళంలో నిర్మించిన కథానిలయం ఈ సేవకు ఒక పార్శ్వమైతే, సమకాలీన సాహిత్యంలో మంచి కథలను, కథకులను గుర్తించి అందరికీ పరిచయం చేయటం, కొత్త కథకులకు శిక్షణనివ్వటం ఒక ఉద్యమంగా కొన్నేళ్లపాటు నిర్వహించటం ఇంకో పార్శ్వం. అందుకే చాలామంది తర్వాతి తరం రచయితలు మాస్టారికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో శిష్యులమని చెప్పుకుంటారు. ఆధునిక తెలుగు కథాసాహిత్యంపై మాస్టారు చెరగనిముద్ర వేశారనటం అతిశయోక్తి కాదు.

కారా మాస్టారు 1993లో న్యూయార్క్‌లో జరిగిన తానా మహాసభలకు అతిథిగా వచ్చారు; కాని ఆ విషయం ఆలస్యంగా తెలిసిన నాకు ఆయనను చూడటానికి కుదరక చాలా చింతించాను. ఆ సందర్భంగా ప్రచురించిన యజ్ఞంతో మరి తొమ్మిది అనే కథా సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడెమి బహుమతి వచ్చింది. ఆ బహుమతి, కథానిలయం స్థాపనకు దారి తీసింది. 2002లో నేనూ, అరుణా, వాసిరెడ్డి నవీన్ దంపతులు, వైజాగ్‌లో ఉండే డాక్టర్ శోభారాణి (ఇంతకు ముందు చెప్పిన శోభక్కే) డాక్టర్ కృష్ణమూర్తి దంపతులు (వారు అప్పటికే మాస్టారికి పర్సనల్ వైద్యులయ్యారు) కలిసి కథానిలయ యాత్ర చేసినప్పుడు మాస్టార్ని మొదటిసారిగా కలిశాను. అప్పటినుంచీ చాలాసార్లు కలిశాను; మాస్టారితో ఉత్తరప్రత్యుత్తరాలూ, టెలిఫోన్ సంభాషణలూ కొన్నాళ్లు నడిచాయి. తానా సహకారంతో కథానిలయం మూలనిధిని గణనీయంగా పెంచగలిగాము. చాలా ఆప్యాయత చూపేవారు; సాహిత్య విషయాలేకాక, వ్యక్తిగత విషయాలూ మాట్లాడేవారు.

2014లో నేను మాస్టార్ని హైదరాబాదులో కలిశాను. అప్పటికాయన వయసు 90 సంవత్సరాలు. ఏంచేస్తున్నారు మాస్టారూ అంటే, రోజుకు పది గంటలు



ఇంతకుముందు నిర్లక్ష్యం చేసిన సాహిత్యాన్ని చదువుకోవటానికి వినియోగిస్తున్నాను అన్నారు. పుల్లెల శ్రీరామచంద్రుడుగారి అనువాదాలు చదువుతున్నాను. ఆయన్ని కలసి కొన్ని సందేహాలు తీర్చుకోవాలి అని పనిగట్టుకుని శ్రీరామచంద్రుడు గారింటికి వెళ్లి ఆయనతో చర్చించారు.

"88 ఏళ్ల వయస్సున్న గొప్ప పండితుడు, పద్మశ్రీ గ్రహీత అయిన శ్రీరామచంద్రుడుగారు, వయస్సులో పెద్దవారని, సృజనాత్మకత గొప్ప వరం అంటూ మాస్టారికి శాలువా కప్పి పాదాభివందనం చేస్తుంటే, ఆరోజు ఒక్కక్షణం పాటు నా కళ్లు చెమర్చాయి. వారి సంస్కారానికి మనసులోనే దణ్ణం పెట్టుకున్నాను" అని, ఆరోజు మాతో ఉన్న మిత్రుడు వాసిరెడ్డి నవీన్ గుర్తుచేసుకున్నారు.

ఇంతకూ మాస్టారు ఆ వయసులో హైదరాబాదు వచ్చిన పనేమిటి అంటే కథానిలయానికి సహాయం చేసిన కొందరు మిత్రులకి కృతజ్ఞతలు చెప్పటానికి మరి కుదుర్తుందోలేదో అని ఇప్పుడే వీలు చేసుకొని వచ్చాను అని చెప్పారు. వంట్లో ఓపిక ఉన్నంతవరకూ, కథా నిలయంకోసం నిబద్ధతతో నిరంతరం కృషి చేసేవారు. రచయితలకు, ప్రచురణకర్తలకు, పుస్తకప్రియులకు ఉత్తరాలు రాసి, ఫోనులుచేసి, కథలు, పుస్తకాలు సేకరిస్తూనే ఉండేవారు. స్వయంగా ధనవంతులు కాకపోయినా, తనకు వచ్చిన కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు డబ్బు, ఆయన 70వ జన్మదిన సందర్భంగా అభిమానులు బహూకరించిన నిధినీ కథానిలయానికే ఇచ్చేశారు.



కాళీపట్నం రామారావుగారిని నేను ఆఖరుసారి కలసింది 2016లో, పాతికేళ్ల కథను మాస్టారు హైదరాబాదులో ఆవిష్కరించినప్పుడు. కథమీద ప్రేమతో, 92 యేళ్ల వయసులో శ్రీకాకుళం నుండి వచ్చారు.

కొన్నాళ్లుగా మాస్టారి ఆరోగ్యం క్షీణిస్తుందన్న వార్తలు వస్తున్నాయి. ఒకసారి మాటల్లో ఆయన జీవితపు చివరిదశలలో శారీరకంగా వచ్చే బలహీనతల పర్యవసనాలపట్ల భయాన్ని వ్యక్తం చేశారు. ఆ ఇబ్బందులు పడకుండానే ఆయన సునాయాసమరణం పొందారని విన్నప్పుడు కొంత తేలికగా అనిపించింది.

కాళీపట్నం రామారావుగారు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన కథలూ, కథా నిలయమూ చిరకాలం నిలుస్తాయి. కొన్ని తరాల తరువాత కూడా యజ్ఞం మీద చర్చలు నడుస్తూనే ఉంటాయి. మాస్టారు నిజంగా చిరంజీవే.

వ్యక్తిగతంగా కాళీపట్నం రామారావుగారు ఎంత సమున్నతులో తెలుసుకోవాలంటే, యజ్ఞం కథా సంపుటి మొదట ప్రచురణలో రావిశాస్త్రిగారు చెప్పిన మాటలు చాలు.

"భగవంతుడికి జనం నమస్కరిస్తారు. ఆ భగవంతుడు మనిషిగా మారితే అప్పుడు కూడా అందరూ అతనికి నమస్కరిస్తారని, మనందరికీ తెలిసిన విషయమే. అయితే, దేముడు మానవుడైతే అప్పుడు అతనైనాసరే శ్రీ కాళీపట్నం రామారావుగారికి నమస్కరించి తీరవలసిందే! పురుషులలోన పుణ్యపురుషులు వేరయా అని వేమనగారు రామారావుగార్లాంటి వారిని చూసే చెప్పి ఉంటారు. రామారావుగారి వంటి సజ్జనుడి సాంగత్యం లభించడం నా అదృష్టం. ఆయన లాంటి గొప్ప కథకులుండటం మన జనం అదృష్టం."


-రాచకొండ విశ్వనాధ శాస్త్రి

*యజ్ఞం కథాసంపుటి ముందు మాట, 1971*

నిజం, కాళీపట్నం రామారావు మాస్టారి కథలు చదవగలిగిన మనం అదృష్టవంతులం. ఆధునిక తెలుగు సాహిత్యశిఖరాగ్రాన నిలచిన ఆయన ధన్యులు.

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

కథ

# జీవధార

*కాళీపట్నం రామారావు

ఎండ ఫెళ్లున వేల్చేస్తోంది. పందిగుట్టమీద పాకల్లో అలికిడి దాదాపు లేదనే చెప్పాలి. ఆ లోడంతా మునిసిపల్ కోళాయి దగ్గర మూగింది. సూరుమని వీచే సముద్రపు గాలి- దానిమీద ఆడవాళ్ల రొదగాని, ఎండగాని తెలియడం లేదు.



రోజూ పగలు పదిగంటల తరువాత ఓ గంటా గంటన్నరసేపు ఆ కొళాయి తెరుస్తారు. ఆ కొంచెం సేపట్లోనే ఆ పాకల వాళ్లందరూ నీళ్లు పట్టుకోవాలి. మొదటి పావుగంటా, 'అవునే కోడూరోళ్ల కోడలా! నువు ముందొచ్చినావ్. నువు పట్టేసుకోయే,' అనేటంత మంచిగా వుంటారు.

కొంతసేపుపోయాక, 'పాపమ్మా! అది ముందొచ్చినాదా, నాను ముందొచ్చినానా?' అంటూ రీజన్లొస్తాయి. ధార సన్నమయేకొద్దీ, 'మరైతేకానీ! ఏం? నిన్న మీ సెల్లెలు మాకన్న యెనకొచ్చి మాకన్నా ముందర పట్టేసుకోలేదా?' అంటూ బిందెలూ కుండలూ తోసుకోడానికొస్తుంది.

చివర చివర తిట్లు, శాపనార్థాలు, ప్రమాణాలు, ప్రతిజ్ఞలతో హోరెత్తి పోతుంది.

ఒకో అప్పుడు లారీలొస్తాయి. పోలీసులు దిగుతారు. జెయిళ్లూ, బెయిళ్లూ గడచి, కథ కోర్టుల్దాకా పోతుంది.

ఆవేళ అప్పుడే కొళాయి తెరిచేరు. ఆ కొళాయి, వాడల్లా విడిచి, వాడను ఒరుసుకుంటూ ఎత్తునపోయే రోడ్డు మీదుంది. రోడ్డుకి అటుపక్క దిబ్బ, యిటు దిగువగా గుట్టవార గోతిలో పాకలు. దాదాపు యాభై అరవై పాకలకు అది ఒక్కటే కొళాయి.

ఆ పబ్లిక్ కొళాయి కట్టేస్తే ఆ రోడ్డున యింకొక్కటే కొళాయుంది. అది రోడ్డుకి రెండోవేపున అక్కడికి ఫర్లాంగు దూరంలో యం.పి. రావుగారి బంగళాలో వుంది.

పచ్చగా పెరిగే తోట, దాని మధ్య కళ్లకు చల్లగా కనిపించే బంగళా. దానికి వెనకా, పక్కలా, ఏ వంక చూసినా అరమైలు వరకూ, ఆ దిబ్బమీద ఇంకో యిల్లులేదు. తోటలో కుండీలోకి పడతారు. లేనప్పుడు నీళ్లు అలాగ పోతూనే ఉంటాయి. తోటలో చెట్లన్నిటికీ లోతుగా పాదులుంటాయి. .

"నరసింహులూ నీళ్లొచ్చాయి కుండీ నింపు," లోపల్నించి ఎవరో అరిచారు.

ముసలి మాలీ ఒకడు పెరట్లోంచి కొళాయి దగ్గర కొచ్చేడు. దానికి రెండు మూతులు. కుండీవంక కొళాయి విప్పి బయటిది కట్టేసేడు.



"ఇప్పుడే కసింత టీ తాగొస్తానమ్మా!" గేటుకో, వీధి తలుపుకో చెప్పుకుంటూ వెళ్లిపోయాడతను.

రోడ్డుమీది పబ్లిక్ కొళాయి- గొట్టం నిండుగా ఝాకొట్టి కురిసే జీవధార, వడి క్రమంగా తగ్గుతోంది. బోర్లించిన కుండలూ, బిందలూ దబదబ తిరగబడు తున్నాయి. క్యూలో ఆడవాళ్లు ధారలో ఒక్క చిను క్కూడా పైన పడకుండా పట్టేసుకుంటున్నారు.

"ఔనే అమ్మాజీ సంవుద్రాలు వదిల్నాడే?" అంది ఓ ఆడపిల్ల. "

అలవికాని బిందె చేతపట్టుకొని వస్తున్న అమ్మాజీకి పదిహేడేళ్లుంటాయి. పదిహేను పద్దానుగేళ్ల పిల్లలా రెండు జడలతో, టికరగా కనిపిస్తుంది.

ఎదురుగా కడవలు, బిందెలు! బోర్లించిన యాభై అరవై కడవలు కనిపించగానే ఆ పిల్ల గుండెలు దడదడలాడేయి. అప్పటి దిగుల్లో ఆ పిల్లకు సత్యవతి ఎత్తిపొడుపు చర్మానికైనా తాకలేదు. 'ఇయ్యేళ్ల కూడా మొన్నట్లాగ నీళ్లసుక్కలు లేకుండా సేసినావో నీ తోలు ఒలిసేడం ఎలాగా తప్పదు సరిగదా, నిన్నింక ఎప్పటికీ ఇంటికాడ వుణ్నియ్యను,' అంది తల్లి. ఆ మాటలు జ్ఞాపకానికొస్తే అమ్మాజీకి గుండ దడ పెరిగిపోతోంది.

అమ్మాజీ తల్లి రోజల్లా బయటే వుంటుంది. ఆవిడికి ఆడపిల్లల మెస్సులో పని. తండ్రి ఇళ్లు కట్టే చోట వడ్రంగి. వాళ్లిద్దరూ ఉదయం వెళ్తే రాత్రి తిరిగి వస్తారు.

ఇంటి దగ్గర అమ్మాజీకాక ఆమె పెద్ద మేనత్తా, అమ్మాజీ ఈడుదే ఆ పెద్ద మేనత్త కూతురూ వుంటారు. ఈ ముగ్గురూ ఉమ్మడిని రెండు తట్టల కేరేజీలు మోస్తూ ఇల్లు నడుపుతారు.

కేరేజీలు మోసేవాళ్లు ఉదయం తొమ్మిది గంటలకు బయల్దేరుతారు. ఇంటిపనీ, కేరేజీమోత, వంతుల వారీ సాగుతుంది. వారానికి ఓ రెండురోజులు అమ్మాజీ, ఇంకో రెండురోజులు వాళ్ల మేనత్తా, మరింకో రెండురోజులు ఆ మేనత్త కూతురూ- ఇంటి దగ్గర ఇంటి పనీ, చిన్నపిల్లల సంరక్షణా చూస్తారు. ఒకళ్లు

ఇంటి దగ్గరుంటే తక్కిన యిద్దరూ కేరేజీలకి పోతారు.

ఆరోజు వంతు గురించి మేనత్త కూతురుకీ, అమ్మాజీకి పేచీ వచ్చింది. ఆ పేచీ తీరుస్తూనే, ఉదయం ఆవిధంగా వాళ్లమ్మ హెచ్చరించింది.

నీళ్లు దొరకలేదంటే అన్నంత పనీ జరగకపోవచ్చు. కానీ, తిట్లూ శాపనార్థాలకి తోడుగా మేనత్త కూతురు పోటుకు మాటలు మొయ్యడం కష్టం. అమ్మాజీకి ఈ బెంగతో మతిపోయినంత అయ్యింది. ''బాప్పా! బాప్పా!'' అప్పుడే కుండ నెత్తికెత్తుకొని వస్తున ఓ నలభైయేళ్ల పర్వతాకారానికి బిందె చూపుతూ, పేద మొహం పెట్టింది అమ్మాజీ- లోపల లాభంలేదు అనుకుంటూనే ఉంది.

''ఓల్నారాజో! యే ఊరు సుట్టరీకఁవే కోల్లా? యే కొడుకు తెచ్చినాడు,'' అంది ఆ మనిషి.

ఏకవరసని మూడుకుండల నీళ్లు పట్టుకుందేమో ఆమెకు ఒళ్లూపయీ తెలియడంలేదు. ఆమె సరసానికి చుట్టూ ఉన్నవాళ్లు కొందరు నవ్వేరు. దాంతో ఆమె కూడా నవ్వుకుంటూ వెళ్లిపోయింది.

అమ్మాజీకి మొహం ఎక్కడ దాచుకోవాలో తెలియలేదు. అలాగే కళ్లనీళ్లు కుక్కుకుంటూ, తల పక్కకి తప్పేసి నించుంది.

మాయదారి కుర్రాడు! ఆ సముద్రాలు ఎప్పు డొచ్చినా సరిగ్గా పనివేళే వస్తాడు. 'ఒక్క సిటం!' 'ఒక్క సిటం!' అంటూ గంటల తరబడి మాటల్లో పెడతాడు. అతను పదిసార్లు కలిస్తే కనీసం నాలుగైదుసార్లయినా ఆమెకు చీవాట్లు తప్పవు. ఈసారి గట్టిగా చెప్పేయాలి.

కాని ఆమె చెప్పలేదు. ఆ సంగతి ఆ పిల్ల మనసుకి బాగా తెలుసు.

''ఏటి? ఆయన్నీ నిండితేగాని మనకు నీళ్లు దొరకవేటి?'' అంది అమ్మాజీకన్నా వెనక వచ్చిన ఇంకో మనిషి,

ఆ మనిషి కోక కట్టిన పద్ధతీ, ఆమె కొప్పు ముడి చిన తీరుచూస్తే ఆ పిల్ల కొత్తగా నాటు నుండి దిగి వచ్చిన మనిషిలా వుంది. ఆ వాడకు కొత్తగా వచ్చినట్టుంది. అమ్మాజీ ఇంతకుముందెన్నడూ ఆమెను చూళ్లేదు.


''ఇంకొక్క గంటపోయినాక రా! అప్పుడందరి కన్నా నీకే ముందు దొరుకుతాయి నీళ్లు,'' అంది ఇందాక అమ్మాజీని పలుకరించిన సత్యవతి.

తవిటమ్మ ఆలస్యంగా రావడానికి ఆమె అశ్రద్ధ కాదట కారణం. చంటిపిల్ల ఎంతసేపూ నిద్రపోలేదు. తియ్యడానికి వెనకాముందూ ఎవరూలేరు. దానికి పాలు కుడిపి పడుకోపెట్టేసరికి ఆ వేళ అయ్యిందట.

అలాంటి జాలికథలు వినివిని అక్కడి వాళ్ల గుండెలు బండలయ్యాయి. కొన్నాళ్లు పోయాక విని పించుకోవడం మానేశారు. మందమందంగా మోగుతూ కడవలు నింపే జీవధారకు ఎవరు ముందు కుండ ఒడ్డితే వాళ్లకే నీళ్లు. వెనకబడ్డవాళ్ల పని వెనకే. దానికి వాళ్ల పూచీలేదు.

''ఏం పిల్లా! అల్లాయాల్నాగ బంగాళా కెల్డ వేఁటి?'' అంది సత్యవతి.

ఆ పిల్ల ఎత్తే అంత. అందుకే ఆలస్యంగా వచ్చిన వాళ్లనందర్నీ పేరు పేరున పలకరిస్తోంది.




అప్పుడే బంగాళా గురించి ఆలోచిస్తున్న అమ్మాజీకి అది అపశకునంగా తోచింది. ఆ మనిషితో ఎక్కడికేనా వెళ్లటమంటే భయం. ఆ పిల్లది మహచెడ్డ చొరవ. అంత చొరవ ఒక్కొక్కప్పుడు బాగా పని కొస్తుంది. ఒకప్పుడు బెడిసికొడ్తుంది. అమ్మాజీ ఆలోచి స్తుంటే... ''ఆళ్లు మీకు నెలవా?'' అంది తమిటమ్మ.

సత్యవతి, అమ్మాజీకి తెలుసునంది.

''మాయమ్మా! మాయమ్మా! మీదే పున్నెం, గంబో ర్చుకోనానికేనా డోకెడు నీల్లేవు! నన్నూ తీసుకెళ్లండి,'' అంది తవిటమ్మ.

అమ్మాజీ మాటాడకుండ బిందె భుజాన పెట్టు కొని బయల్దేరింది. సత్యవతీ, తవిటమ్మా కబుర్లు చెప్పు కుంటూ ఆమె వెంట నడుస్తున్నారు.

తవిటమ్మది ఎక్కడో నరసన్నపేట దగ్గర ఓ పల్లె టూరట. ఆమె పెనిఁవిటి ఆర్నెల్ల క్రిందట యీ వూరొ చ్చేడు. పూర్వం వాళ్ల వూళ్లో కూలి చేసుకొనేవాడు. ఇప్పు డిక్కడ రిక్షా లాగుతున్నాడు.

వాళ్లకు రెండేళ్ల కొడుకూ, మూణ్ణెల్ల కూతురూ వున్నారు. కొడుకిక్కడ లేడు. కొత్త కాబట్టి చేసుకోలేదనీ, అమ్మమ్మ మనవణ్ణి దగ్గరుంచుకుంది.

"ఎన్నాళ్లయి యిక్కడ దిగినారూ?" అంది సత్యవతి.

"ఏదీ- రెండు వారాలౌతాది."

"మాఁవిక్కడ పదేళ్లమట్టి వున్నాఁవు. నానిక్కడ కొచ్చేసరికి ఈ బంగళాలేదు. కొత్తక్కడతన్నారు."

"ఆళ్లు ఎవుళ్లూ?" అంది తవిటమ్మ.

పట్నాల్లో కులాల సంగతి గబుక్కున తెలీదు. అంతా హోదాల భోగట్టాయే. ఆయనకి వూళ్లో ఏదో పెద్దపనేట. ఆయనకి, సొంతానికి ఓ కారూ, ఆయన కుటుంబానికి ఒక్కరూ మొత్తం రెండు కారులున్నాయి. అని చెప్పి-

"అవునే అమ్మాజీ! ఆయనకేటి పనీ?" అంది ముందు నడుస్తున్న అమ్మాజీతో.

రావుగారు ఏదో యింగ్లీషు కంపెనీలో పెద్ద మేనే జరుట. అమ్మాజీక్కూడా అతని గురించి వివరాలు తెలీవు. ఆ యిల్లు కట్టినపుడు వాళ్ల అయ్య అక్కడ వడ్రంగిగా పనిచేశాడు. ఆ నెలవ్వల్లే ఓసారి కూతుర్ని తీసికెళ్లి, ఎప్పుడేనా వస్తే బిందెడు నీళ్లివ్వండని అడిగాడు.

"మీరు షరాబులా?" అడిగింది తవిటమ్మ.

"కాదు పరికీలం" అంది అమ్మాజీ.

షరాబులు కాని వాళ్లు బాడిత పని ఎలా చెయ్య గలరో తవిటమ్మకి బోధపళ్లేదు.

పరధ్యానంగా కబుర్లు చెప్పుకుంటూ గేటు దగ్గర కొచ్చిన ఆడపిల్లలు ముగ్గురూ ఒక్కసారి తుళ్లిపడ్డారు. నిలువెత్తు 'జాతికుక్కలు' యీ స్తంభం దగ్గరొకటి, ఆ స్తంభం దగ్గరొకటి గొలుసులు తెగిపడేంత దూకుడుగా ఆలంగం తిరుగుతూ, భయంకరంగా అరుస్తున్నాయి. వాటి మొహాల్లోకి చూడ గానే 'ఓలమ్మో' అంటూ తవిటమ్మ అదిరిపోయి, చెదిరిపోయి, పరుగుచ్చు కుంది.



అంత చిరాకులోనూ అమ్మాజీకి పట్టరాని నవ్వొచ్చింది. సత్యవతైతే బిందె క్రింద పడేసి పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వు తోంది.

తవిటమ్మకు పట్టరాని కోపం వచ్చింది. ఎప్పుడూ ఎవరిమీదా అంత కోపం రాలేదు. బాగా ఎర్రబారిన మొహంలో తళతళలాడే పెద్దపెద్ద కళ్లతో ఆమె ఆ యిద్దరివంక ఎర్రగా మండిపడుతూ చూసింది. ముందుగా అమ్మాజీ నవ్వాపుకుంది. ఆ తరువాత సత్యవతి తమాయించుకుంది.

"రా పిల్లా! రా! అవేటి సెయ్యవులే కట్టేసు న్నాయి," అంది అమ్మాజీ.

లోపల్నించెవరో కేకేశారు. ఆ కేకకి కుక్కలు ఆర వడం మానేసేయి. దడదడలాడే గుండెలపై ఎవరూ చూడకుండా ఉమ్ముకుని పైటచెంగుతో ఒళ్లల్లా కప్పు కుంటూ తవిటమ్మ ముందుకు కదిలింది.

పెద్ద పులుల్లాటి కుక్కలు రెండూ ఏమీ ఎరగని పిల్లికూనల్లా, వాటికి వేసిన బల్లల మీనకెక్కి, అతి శాంతంగా పడుకున్నాయి.

"ఇంతే పిల్లా! ఈ ఊళ్లో, పెద్దింటోళ్ల ఎవరక్కడి కెళ్లినా, ఆళ్లకన్నా ముందు. ఆళ్ల బేపులే పలకరిస్తాయి. అది మా టౌనోళ్ల మర్యాద," అంటూ నవ్వుతోంది సత్యవతి.

కొంచెంసేపుపోయాక, "ఎవరది?" అంటూ వీధి తలుపు తెరుచుకొని ఇరవైమూడేళ్ల కుర్రాడు బైటి కొచ్చాడు.

బయటకొచ్చిన అబ్బాయిగారు, బాబుగారి కొడుకుల్లో ఆఖరు వాడని అమ్మాజీకి జ్ఞాపకం.

ఒక అందమైన చారల షరాయి తొడుక్కొని ఆయనగారు, టెర్లిన్ షర్ట్ వేసుకున్నాడు. చేతిలో పెద్ద న్యూస్‌పేపర్- చదువుతూ చదువుతూ తెచ్చినట్టుంది- చూపుడువేలు మధ్యనుంది. పచ్చగా, కోలగా నల్ల

ఫ్రేము కళ్లద్దాలతో అతని మొహం బహు నాజూగ్గా వుంది- కళ్ళు చురుగ్గా వున్నాయి.

తామెవరో చెప్పుకునే లోగానే, "ఎవర్రా శేషూ?" అంటూ ముద్దుముద్దుగా మాట్లాడే ఓ పదహారేళ్ల ఆడ పిల్ల కూడా వచ్చింది. ఆ అమ్మాయి ఇవతలకి వస్తూనే, 'ఓ' అంది తెలిపిందన్నట్లు తలూపుతూ.

ఆ అమ్మాయిగారిని చూస్తే ఆమె శేషుబాబుకి చెల్లెలో, అప్పగారి కూతురో అయ్యుండాలి అనిపిస్తుంది. ఏడు మల్లెల ఎత్తు రాజుకుమారిలా ఆ పిల్ల అతిసన్నంగా, మెత్తని బంగారంతో చేసిన బొమ్మలా వుంది. పలచని నున్నని పొట్ట బయలయ్యేటట్టు లేత గులాబీరంగు సన్నని వోణి వేసుకుంది. అందమైన ఎదిగీ ఎదగని గుబ్బల సొగసు యేర్పడేటట్లు లాకెట్టొకటి మెడలో వేలాడుతోంది.

ఆ అమ్మాయి రాగానే, "ఎవరో నీళ్లకోసం కాబోలు, నీళ్లులేవు. వెళ్లండి వెళ్లండి," అన్నాడు శేషు చిరునవ్వులు నవ్వుతూ.

ఆ అమ్మాయి చెంపలమీద జుట్టు మీదిమీదికి తీసుకుంటూ, "నీళ్లకోఁసవేవా?" అంది కనుబొమలెత్తి, తలని సుతారంగా కదిలిస్తూ .

సత్యవతి, తవిటమ్మా అవునన్నట్లు తలూపేరు.

"నీళ్లు లేవు. వెళ్లండి వెళ్లండి," అంది గంభీరంగా.

విన్నవాళ్లు మొహాలు ముడుచుకోగానే ఆ అబ్బాయికేసి తిరిగి కిసుక్కున నవ్వింది.

కళ్లద్దాలు ఉండడంవల్ల మోర పైకెత్తి చూస్తున్నాడు శేషుబాబు. అతని చూపులు అమ్మాజీ మీద ఉన్నాయి. ఆ తెల్లపిల్ల ఇంగ్లీషులో ఏదో అంది.

"షటప్," అంటూ శేషుబాబు ఠక్కున తల తిప్పేడు. తెల్లపిల్ల గోలగోలగా నవ్వుతూ ఏదో అంటోంది. శేషుబాబు వచ్చే నవ్వు ఆపుకోలేక లోనికి పారిపోయాడు. ఆ పిల్ల అరుస్తూ అతని వెంటపడింది.

ఇంకొంచెంసేపట్లో ఓ ఆడపిల్లా, మగపిల్లాడూ పరుగెత్తుకొచ్చేరు. తలమీద తలగా ఇద్దరూ బయట నిల్చున్న పిల్లల్ని పరిశీలనగా చూపేరు. అమ్మాజీని చూడగానే చేటలంతేసి మొహాలు చేసుకొని లోపలికి పరిగెత్తారు.

లోపల ఒకటే కేరింతలు, నవ్వులు. తలుపు దభాలున మూతపడింది. తరువాత, కిటికీ అవతల శేషుబాబు నవ్వు మొహంతో వచ్చి సోఫాలో కూర్చున్నాడు. లేచి నిలబడి ఏదో మాటాడుతున్నాడు. చేతులు అటూ ఇటూ వూపుతున్నాడు... చతికిలబడి పేపరు మొహానికి అడ్డేసుకున్నాడు.

వాళ్లెందుకంతలా నవ్వుతున్నారో అమ్మాజీకి, సత్యవతికి ఏంతాలోచించినా బోధపడలేదు. వాళ్లిద్దరూ తవిటమ్మ కట్టుకోక వంక పరిశీలనగా చూశారు. తమ గుడ్డల వంకా పైటలవంక చూసీచూడనట్టు చూసుకున్నారు. నవ్వు తెప్పించేదేదీ కనిపించలేదు.

ఇంతలో కిటికీ దగ్గర మళ్లీ గొడవ. శేషుబాబు దాన్ని తెరువబోతాడు. లోపల్నించి ఎవరో మూసేస్తారు. అమ్మాజీ ఆమె తోటి పిల్లలూ గమనించడం చూసి, శేషుబాబు బలవంతన కిటికీ మూసి తలుపు గడియ పెట్టాడు.

తరువాత కొంతసేపు ఇంకేమీ వినిపించలేదు.

"ఆళ్లు దేనికలాగ ఇరగబడిపోతున్నారు?" తవిటమ్మ భయపడుతోందో, ఆశ్చర్యపోతోందో ఆమె మొహం చూస్తే తెలియడం లేదు

"నాకు తెల్దు, నీకు తెలుసే," అంది సత్యవతి.

'మూడుపూట్లా ముద్ద కాళ్లకాడకొచ్చి, చెయ్యడానికేమీ లేప్పోతే, మరి కాలం గడడమెలాగ? అదే కారణం,' అనబోయింది.

అంతలో, మనసు మార్చుకుంది... "నాకు మాత్రం ఏం ఎరిక! ఆల్ల మనసుల్లోకి దూరగల్నేటి!" అంది చాలా చిరాగ్గా అంది. అందిగానీ అమ్మాజీకి కారణం తెలిపినట్టే వుంది.

రావుగారు. అక్కడ బంగ్లా కట్టుకుని దాదాపు పదేళ్లు కావస్తోంది. అప్పటికి ఆయన హోదా ఇంతలా పెరగలేదు.

అక్కడ జాగా కొనుక్కున్నా, ఓ సాయంత్రం ఇంతకుముందుండే పాత బొక్కికారును, ఆ గతుకుల రోడ్డు మీద నిలబెట్టి కాలినడకను పాకల్లోకి వచ్చాడు.

"ఏవఁ(్రా! ఇక్కడెవరికి నీళ్లూ నిప్పులూ అక్కర్లేదా?" అన్నాడు ఎదురుగా కనబడ్డ ఓ మనిషితో.

"బాబ్బాబు! మమ్మల్నెవరు చూస్తారు?" అన్నాడు ఆ మనిషి.

"పిలు. అందర్నీ పిలు," అన్నారు రావుగారు.

అక్కడున్న ఒక నులక మంచం వాల్చుకుని, బ్రీఫ్‌కేస్‌లోంచి ఒక తెల్లకాగితం తీసి టకటక రాయడం ఆరంభించారు.

మహానగరానికి, పందిగుట్టకీ మధ్య పాతిక ముప్పై ఎకరాల పెద్ద మట్టిదిబ్బ వుంది. దిబ్బకు మూడుపక్కలా నగరం తాకింది. నీటి సదుపాయం లేకపోవడంవల్ల నాల్గోపక్క ఇళ్లు లేవలేదు. గుట్టను తాకుతూ దిబ్బ అంచంబడీ ఓ పాత రోడ్డుంది. ఆ రోడ్డు మీదే వరసగా పది ప్లాట్లు కొన్నారు రావుగారు.

పందిగుట్ట అంచున, ఫర్లాంగు ఫర్లాంగు ఎడంలో పేదవాళ్ల వాడలు మూడు లేచాయి. ఆ మూడువాడల వాళ్లూ దిబ్బకి ఈ చివరకో ఆ చివరకో పోయి నీళ్లు తెచ్చుకుంటారు. నీళ్లకే దిక్కు లేనప్పుడు దీపాలు ఉంటాయా? రావుగారు పకడ్‌బందీగా మహజరు రాసేరు.

మూడువాడల జనం నుంచీ సంతకాలూ, నిశానీలూ తీసుకోమన్నారు. 'ఆ మహారాజు పూనుకోబట్టే నీళ్లొచ్చాయి, యెలక్ట్రీదీపాలొచ్చాయి,' అనుకున్నారు జనం.

ఏ కొళాయి ఎక్కడ వేయించాలో, ఏ దీపం ఎక్కడ పెట్టించాలో, ఉద్యోగులతో పాటు అతనూ స్వయంగా వచ్చి ఆ ఏర్పాట్లు చేయించారు. ఇది జరిగిన తరువాత ఆరునెల్లకే ఆయన ఇంటిపని ఆరంభించారు.

ఆ ఇంటిపని జరిగినంతకాలం అణాబేడా ఎక్కువకో తక్కువకో పాకల్లో కూలీలందరూ అక్కడే పనిచేశారు. చేసిన పని నమ్మకంగా చేశారు. మున్సిపాలిటీ అడ్వాన్సుగా శాంక్షన్ చేసిన కొళాయినీళ్లతోనే, వాళ్లు ముందుగా యిచ్చిన దీపాల వెల్తుర్లోనే, ఆ బంగళా అంతా మూణ్ణెల్లలో పూర్తయింది.

ఈ పదేళ్లలోనే, ఆ దిబ్బమీద ప్లాట్లకి, గజం రెండూ-ఐదూ-పది-పదిహేనూ... వరకూ రేటు పెరిగింది. దిబ్బకు మూడువైపుల నుంచి పట్నం పాకుతూ మీదికొస్తోంది. ఈవైపు మాత్రం రావుగారు యింకా అమ్మడంలేదు. నిండా ఇరవై ఐతేగాని ఆయన అమ్మడంటారు.



రావుగారి బంగళా తయారీ దశలో ఉండగా, ఆ పాకల్లో వాళ్లందర్నీ ఆయన, 'అప్పారావ్ ! గోవిందూ! నరసమ్మా!' అంటూ పేర్లు పెట్టి పిలిచే పరిచయంతో ఉండేవారు. ఇప్పుడా పరిచయాలన్నీ మాసిపోయాయి. వాళ్లలో కొందరు ఆ వాడ వదలి వెళ్లిపోయారు కూడా.

ఆమధ్య ఓ పున్నమి సాయంత్రం, ఆయనా ఆయన భార్యా వెన్నెల షికారుకి బయల్దేరారు. అలా టప్పుడు అమ్మాజీ తండ్రి, పనినుండి తిరిగి వస్తూ వాళ్ల కెదురయ్యాడు. పెద్దవాడు పోల్చలేడులే అనుకుంటూ తలవంచుకొని పోతున్నాడు. తీరా ఆయనే పలకరించాడు- అందులోనూ పేరు పెట్టి. అమ్మాజీ తండ్రి ఊ పొంగిపోయాడు. ఆ రాత్రల్లా వాళ్ల కబుర్లే. ఆ మర్నాడే అమ్మాజీని తీసుకెళ్లి వాళ్లకు పరిచయం చేశాడు.

అప్పుడే ఇప్పటి శేషుబాబును మొదటిసారిగా చూసింది అమ్మాజీ. "ఈ అబ్బాయి గుర్తున్నాడా?" అన్నారు రావుగారు. అమ్మాజీ తండ్రి పోల్చలేదు.

"మా ఆఖరివాడు. గుర్తులేదూ? ఇల్లు కట్టేటప్పుడు నాతో వస్తూ వుండేవాడూ- ఒకసారి వీడూ ఈ పిల్లా రంపం పెట్టి ఆడుతుంటే వేలు తెగింది. ఏదిరా, నీ వేలు చూపించూ," అన్నారు రావుగారు.

ఆ అబ్బాయి ఎడంచేతి చూపుడువేలు మీద ఇప్పటికీ ఆ గంటుంది.

తరువాత శేషుబాబు చేతే పలహారాలు తెప్పించి, "ఈ అమ్మాయి ఎప్పుడొచ్చినా బిందెడు నీళ్లు పట్టుకోనివ్వండి," అన్నాడు శేషుబాబుతో.

అన్నారుగాని ఎప్పుడొచ్చినా ఆయనా కనిపించేవాడు కాదు, ఆ అబ్బాయీ కనిపించేవాడు కాదు. ఒకసారి ఒట్టికుండలో తిరిగిపోతూ వుంటే, ఆ అబ్బాయి ఎదురయ్యాడు. పిలిచి లోపలికి తీసుకెళ్లి నీళ్లు పట్టుకోమన్నాడు.

ఇది జరిగింది లగాయితు- ఆ అమ్మాయిలు, "ఓ... సువ్వా," అంటూ దీర్ఘాలు తీస్తూ ముసిముసి నవ్వులు ఆరంభించారు. ఒకసారి పోనీ పట్టుకోమనీ, ఓసారి యిప్పుడు కాదు తరువాత రమ్మనీ, ఒకళ్లు

పట్టుకోమనీ ఇంకొకళ్లు వద్దనీ, ఇలా ఆటలు పట్టించే వారు. పిల్లికి చలగాటం, ఎలక్కి ప్రాణంపోకట- మరీ తప్పనప్పుడే వాళ్ల యింటికెళ్లేది.

ఆమధ్య ఓసారి, "ఓ... నువ్వా..." అన్నాక, "శేషు బాబు యింట్లో లేడు," అంది ఆ నాపసాని.

అప్పుడే కడిగేద్దామనుకుంది అమ్మాజీ. కానీ పేద వాళ్ల కోపం పెదవికి చేటు. అందుచేత ఓర్చుకుంది.

ఈవేళ ఈ గొడవంతా చూస్తే, ఆమె అనుమానాలు రూఢి అయేయి. అయితే ఏం చేయగలదు? ఏం చెయ్యడమా? అనే ఆలోచిస్తోంది ఆ పిల్ల.

"పోనీ యింకోకాడికి పోదువేటే?" అంది సత్యవతి. అమ్మాజీ ఆమె మాట వినిపించుకోలేదు.

"ఎక్కడి కెళ్తావూ?" అంది తవిటమ్మ.

ఎక్కడికెళ్లాలన్నా అరమైలుకు తక్కువ వుండదు. వెళ్లిందగ్గరైనా నీళ్లు దొరుకుతాయన్న భరోసా లేదు.

సత్యవతి వెనక్కి తిరిగి వీధికొళాయి వంక చూసింది. ధార సన్నమయినట్టుంది- ఆడవాళ్లు కలియపడి ఊరికే తోసేసుకుంటున్నారు.

"అక్కడా కుమ్ములాడుకుంటున్నారు," అంది సత్యవతి.

సముద్రపు గాలి చల్లగా వీస్తున్నా ఎండ మాత్రం నెత్తి మండిస్తూనే వుంది. రోడ్డుకి అవతలి అంచున కసిన్ని గడ్డిమొక్కలూ, గరిక దుబ్బులూ కనిపించాయి. సత్యవతి అటుగా నడిచింది. కొంచెంసేప్పోయాక తవిటమ్మా, అమ్మాజీ కూడా వెళ్లారు.

అక్కడికి తోట మూడువంకలా బాగా కనబడుతోంది. మొక్కలన్నీ వేసి పదేళ్లే అయినా, తోట ఏపుగా, దట్టంగా పెరిగింది. అంత ఎండాకాలమైనా, చెట్లు పసివాడకుండా నల్లగా కారుకొని వున్నాయి.


"తోటమాలి ఎవడో మంచోడే, ఎక్కడా గడ్డి పరక న్నదినేదు. ఎండాకాలమయినా ఎంత పచ్చగా వున్నాయో మొక్కలూ సెట్లూ!" అంది తవిటమ్మ.

"ఆటికేటి? తక్కువ నీళ్లోస్తారేటి? అల్లాటాంకు సూసినావా?" అంది సత్యవతి.

పెద్దింటోళ్ల పైపులైతే మునిసిపాల్టీ వాళ్లు కట్టరట. లైను తెరచినంతసేపూ వాళ్లకి నీళ్లోస్తాయి. ఇంజన్ సహాయంతో వాళ్లు టాంకులు నింపుకుంటారు. మనుషులు మూడుపూట్లా స్నానాలు చేస్తారు. నాలుగైదు సార్లు మొహాలు కడుగుతారు. నాలుగు కప్పులు కడగాలన్నా అరగంట ధార వదుల్తారు. ఆ మరునాడు. టాంకంతా ఖాళీచేసి మొక్కలకి నీళ్లు పెడతారు.

"ఏట్నాబం (మనుషుల్ని కాదని మొక్కలికి పోసినా) ఇంత పెద్ద తోటుందా- ఒక్క పళ్లసెట్టు నేదు," అంది తవిటమ్మ.

తూరుపున ఒకటి, పడవట్న ఒకటి, రెండు పనస మొక్కలు తప్పిస్తే నిజంగానే ఆ తోటలో పళ్లచెట్లు లేవు. ఆవైనా అమ్మాజీ తండ్రి వేయించేట్ట. ముదిరితే అవి మంచి నీడపట్లే కాదు- ఎండాకాలం వాటి మీంచి గాలి వీస్తేనే చల్లటి సువాసన వస్తుంది.




అవితప్పిస్తే తోటనిండా నరమామిళ్లూ, పోకలూ, వెదురు పొదలూ క్రోటనే వున్నాయి. వరండా అంచు నున్న గోలేల్లో బ్రహ్మాచెముడూ, కలబంద... లాంటి రక్కసి జాతులుండడం తవిటమ్మకు ఆశ్చర్యం కలిగిం చింది.

"పోనీ నాలుగు పూలమొక్కలున్నా అందం గుణ్ను. అవేనా లేవు," అంది సత్యవతి.

"మా ఊళ్లల్లో తోటలు యిలాగుండవు. తోటలు ఒక్కాడా, యిళొకలక్కాడా వుంటాయి. ఈ మాత్తరం తోట సొంతానికుందంటే ఒక కుటాపుం సునాయాసం గా బతికేస్తాది. కర్రాకలపా, ఆకూఅలవా, కాలం వచ్చిం దంటే



కాయా పండు ప్రతీదీ అక్కడ సొమ్మే. అయితే తోట పెంచడం అక్కడ మా పెద్ద కర్చు. ఇద్దరు మనుషులు పెందిలా, పొద్దేయీ ఒళ్లరుసుకుంటేగాని యీ మాత్రం తోట నడపనేరు," అంది తవిటమ్మ.

'ఇక్కడ మునిసిపాలిటీవాళ్లు సప్లయ్ చేసే నీళ్లతో రబ్బరుగొట్టాలు పెట్టి తోటలు పెంచడం చవకే కాదు. ఒళ్లు కూడా కందనఖ్ఖర్లేదు,' అనుకుంది తవిటమ్మ.

ఇంటి దగ్గర పిల్ల లేచేవేళ అయిందని గుర్తుకు రాగానే తవిటమ్మ మనసులో గుబులు ఆరంభమయ్యింది. "ఏవమ్మా! పోనీ యింకోకాడికి ఎల్తేనో?" తవిటమ్మ.

"ఎక్కడకెళ్లినా ఇంతే! ఔనో! అమ్మాజీ! నువు పిలుస్తావా, నన్ను పిలవమన్నావా?" అంది సత్యవతి.

కొంతసేపు 'నువ్ పిలువు' అంటే 'నువ్ పిలుస్తేనే బాగుంటుంది' అని వాదులాడుకున్నారు.

"నేనే పిలుస్తాను. ఏటి బయవా?" అని సత్యవతి ముందుకెళ్లబోయింది.

అప్పుడే తుఫాను గాలికి తెరుచుకున్నట్టు 'ఠక్'న తెరుచుకుంది వీధి తలుపు.

"ఏఁవ్రా! నీళ్లు లేవంటే మీక్కాదా? పొమ్మంటే వదలరేం?" అంటూ ఓ నడికాలం మనిషి బయటకొచ్చింది.

"చెప్పే!" అంది సత్యవతి.

"ఆ పిల్లేఁవిటి చెపుతుంది- ఎవరొచ్చినా నీళ్లు యిచ్చేదిలేదు. వెళ్లండి," అంది ఆ యింటావిడ.

కిటికీ ఎప్పుడు తెరుచుకుందో, అక్కడ ఆడపిల్లలు, కిచకిచ నవ్వుతున్నారు. అయినా సత్యవతి తమాయించుకున్నాది.

"మనిషికొక్క బిందేనమ్మా" అంది బతిమాలుతున్నట్లు.

"ఏవిటీ గొడవ... ఇంట్లో పిల్లలు చదువుకోకుండా వెళ్లండి," అంది ఆ యిల్లాలు.

సత్యవతి, తవిటమ్మను చూపి ఆమె చంటిపిల్ల తల్లింది. తమవీ, పెద్ద కుటుంబాలు- ఎక్కడా నీళ్లు దొరకడం లేదు- ఇక్కడో, బిందె యిస్తే యింకో చోటికి పోతామంది.

సత్యవతి ఆడిగే తీరో, ఆ వెనుక అమ్మాజీ, తవిటమ్మ ప్రాధేయపడుతూ చూసే చూపులో ఇంటావిడను కొంత కొంత మెత్తబరుస్తున్నాయి. ఇంక ఒప్పేసుకుంటుంది, ఒప్పేసుకుంటుంది అనుకునే వేళకు లోపల్నించి ఓ ముసలమ్మ బయటకొచ్చింది.

"నీకు తెలీదమ్మాయీ, ఇవాళ దయదలచి ఇస్తే రేపు మళ్లా మనింటి మీదికే వచ్చిపడతారు. ఒకళ్లకిస్తే వందమందికివ్వాలే. అంత్యనిష్ఠూరం కన్న ఆది నిష్ఠూరమే మేలు- వెళ్లమను," అంది ఆవిడతో.

ఇంటావిడ ఎటూ చెప్పలేని స్థితిలో ఉండగా-

"ఏఁవ్రా! మర్యాదగా ఎల్తారా కుక్కల్ని ఉసికొల్పనా?" అంది ముసలావిడ.

కుక్కలకి ఆమె గొంతే అర్థమయ్యిందో, ఆమె చూపులో తెలిసాయో తలెత్తి ఆమె వంకా, గేటవతల సగందారిలో నిల్చున్న సత్యవతి వంకా మార్చిమార్చి చూస్తున్నాయి. సత్యవతిలో భయానికి బదులు రోషం పుట్టింది. అమ్మాజీవంక చూసేక ఆ పిల్ల ఆవేశంతో ముందుకొచ్చింది.

"ఇప్పమ్మా ఇప్పు, రోడ్డు మీదున్నోళ్లని కుక్కల్సేత ఎలాక్కరిపిస్తావో కరిపించు," అంది ముందుకొస్తూ.

"ఏఁవ్రా పిల్లలూ ఇలా రండి," అంది ముసలమ్మ, లోపలున్న మనవళ్లనూ, మనవరాళ్లను ఉద్దేశిస్తూ. పిల్లలు గుమ్మం దగ్గరకొచ్చారుగాని కుక్కల దగ్గరకు పోలేదు.

"ఏంటమ్మా, ఏటి గొడవౌతోందీ, ఏంటి సంగతీ?" అంటూ ముసలి తోటమాలి గేటు దగ్గర కనిపించాడు.

అతడు పెద్దబాబుగారిచ్చిన, పాత సిల్కుచొక్కాకి సన్నంగానూ, చిన్నబాబు ఒదిలేసిన కాకీ నిక్కరుకి బిగుతుగానూ ఉన్నాడు.

ఇటు రోడ్డుమీద ఆడపిల్లలూ, అటు ముసలమ్మా జరిగిన సంగతంతా తమ మాటల్లో తోటమాలికి చెప్తున్నారు. వాడికి అమ్మగారి మాటలేగాని ఆ పిల్లలు చెప్పిన మాటలు చెవికెక్కినట్టు లేదు.

"ఎల్లండి... ఎల్లండి. అమ్మగారికి కోపం తెప్పించకండి. మీకు ముగ్గరికిస్తే సరిపోతాదేటి? ఆళ్లందర్నీ

సూడండి!" అన్నాడు వెనక దూరంగా వస్తున్న బిందెల్ని చూపిస్తూ...

వీధి కొళాయి కట్టేసినట్టున్నారు. కాళీ బిందెలతో ఆడవాళ్లు యిటు కొందరూ, అటు కొందరూ వేటకు బయల్దేరారు.

తోటమాలి అమ్మగారి వైఖరిని వెనకేసుకు రావడంతో ఉడుకెత్తిన సత్యవతి- ఎలాగా నీళ్లు లేవు, రంధైనా పెడతాను- అనుకుంది మనసులో. వెంటనే వెనక్కి తిరిగి -

"ఓలి రాండ(్రా! యిక్కడీళ్లు కుక్కల్ని ఉసి గొలుపుతారట," అంటూ పెద్ద పొలికేక పెట్టింది.

నడుస్తున్న ఆడవాళ్లు నిలబడిపోయి వీళ్లకేసి చూస్తున్నారు.

"ఏవిటమ్మాయ్ ఆగడం. ఇంటిమీదికి దండు తీసుకొస్తావా?" అంది ముసలమ్మ.

"ఇంక మీమీద నిబ్బగ ఉసిగొలవల్సిందే!" అన్నాడు మాలి.

"అయితే ఇప్పు," అంది సత్యవతి ధీమాగా.

ఆమె కేక విన్న ఆడవాళ్లు, 'ఇక్కడ నీళ్లిస్తారు,' అన్నట్లు అర్థం చేసుకున్నారేమో పోటీలు పోటీలుగా పరుగులెడుతున్నారు.

"ఇప్పుడం- ఇప్పుడం - కొని తేవాలిటే?" అంటూ గద్దించి, "ఐతే సూడు," అంటూ కుక్కలకేసి కదిలాడు.

సత్యవతికి గుండ దడ పట్టుకుంది. అయినా, "ఇప్పు నీకు చేతనైతే," అంది అరుస్తూ.

"సరేలే సూడు," అంటూ ఈసారి నిజంగానే కుక్కల దగ్గరికెళ్లాడు మాలి.

కుక్కలు సంగతంతా అర్థం చేసుకున్న వాటిలా చప్పున లేచి భౌ, భౌమంటూ అలంగం తిరిగేస్తు న్నాయి. పరిస్థితి త్వరత్వరగా మారుతుండడం చూసి లోపలున్న శేషుబాబు తొందరతొందరగా బైటకొచ్చాడు. బెల్టుమీద చెయ్యి వేసిన మాలీ చేయి తీసి దూరంగా విసిరేశాడు. మొహంమీద కోపం, చిరాకూ బయటి వాళ్లకు కనిపించనీయకుండా అటు తిరిగి, "ఉండు," అన్నాడు గట్టిగా.

"ఒరేయ్! ఓరె ముసిలాడా! నువ్ మొగోడివైతే కుక్కలసేత కరిపిస్తావు. నీ ఇంట్లోకొచ్చినాదనా! వాకిట కొచ్చినావనాఁదేనిక్కరిపించినావో నువ్వు సెప్పువుగాని."

అంటూ అటు తోటమాలినీ, ఇటు ముస లమ్మనీ కూడా దబాయిస్తోంది సత్యవతి.

ఇంతలో పదిపన్నెండు బిందెలూ, కడవలూ, తపేళాలో, ఏడెనమండుగురు ఆడవాళ్లూ, పిల్లలూ గేటు దగ్గర మూగేరు.

వాళ్లతో సత్యవతీ, అమ్మాజీ ఆ ఇంటివాళ్ల ఆగడం గురించి, వాళ్ల కుక్కల దౌర్జన్యం గురించి చెప్పుతున్నారు.

ముసలమ్మా, ఆమె కోడలు కూడా గేటు దగ్గర కొచ్చి తమ కేసు ఏమిటో వాళ్ల మాటల్లో చెపుతున్నారు.

చెప్పి- "అవునమ్మాయ్ వాళ్లు బొరావరీ చేసి యింట్లోకొచ్చేస్తుంటే ఉసికొల్పుతామన్నాము. తప్పా?" అంది ముసలమ్మ.

"ఓలమ్మ! ఓలమ్మ! ఎంత అబద్ధవో," అంది సత్యవతి.

ఉండుండి నీళ్లపోతల అప్పాయమ్మ సభవరి ధోరణిలో మధ్యకొచ్చింది. "ఆగండి! ఆగండి!" అంటూ అరచేత్తో వాళ్లనూ, వీళ్లనూ వారించింది.

"ఏటమ్మా! ఏటి సంగతంతా?" అంది ముస లమ్మతో. ఆ గొంతూ, ఆమె వయసూ, వేషం చూడ గానే ముసలమ్మకు ధైర్యం కలిగింది. తను కూడా గొంతు తగ్గించి వీలైనంత మంచిగా చెపుతోంది.

"నువ్ చెప్పమ్మాయ్. వాళ్లు నీళ్లకొచ్చేరు. ఇదేం వీధికొళాయి కాదుకదా? మేం మా డబ్బెట్టి యేయించు కున్నది. ఏటా మేం మునిసిపాలిటీకి పన్ను కూడా కడు తున్నామాయె. అలాటప్పుడు- ముందు మా పిల్లలొచ్చి చెప్పేరు. వీళ్లు ఆళ్ల మాటలు చెవిని పెట్టలే. ఆ తరు వాత నేనొచ్చి చెప్పేను. మా మాలీ వస్తే, 'నువ్ మగాడి వైతే కుక్క నుసిగొట్టు,' అంటుంది ఆ పిల్ల. వేలెడులేదు మళ్లీ," అంటూ సత్యవతిని వేలుపెట్టి చూపించింది.

"ఏం మా యింటిమీదకొచ్చి ఆగంచేస్తే మేం ఊరుకుంటామా? యింతకీ మా అబ్బాయ్ ఉండా ల్సింది. ఉంటే తెలిసొచ్చేది," అంది ముసలమ్మ.

"ఏం మీ అబ్బాయిగారుంటే ఏటి సేస్తారమ్మా. పట్ట కట్టించేసి ఖయిదులో ఎట్టిస్తారు. అంతేనా? ఆ పని నువ్వే సేయించు. ఇలాగ మీ యింటిమీన పడి నీళ్లివ్వవంటే తన్నునాఁనికొచ్చినాగదని- ఈళకాడ సెప్పినట్టే- దొంగ కేసు యెట్టించు," అంది సత్యవతి.



"దొంగ కేసెందుకయ్యింది. ఇప్పుడు మీరంతా ఇక్కడున్నారంటే ఎందుకున్నట్టు, దొమ్మీ కేసెట్టాలంటే ఇది సాల్దా?" అన్నాడు మాలి.

"నువ్వూరుకో అబ్బాయి," అంటూ మాలిని ఆపి సత్యవతితో-

"అట్టా కాదమ్మాయ్ నీకు నీళ్లు కావలిస్తే అడగవలసింది ఇక్కడకాదు. పోయి మునిసిపాలిటీ వాళ్లని అడుగు," అంది ముసలమ్మ.

"ఆళ్లు మా గోడు ఇనిపించుకునే మాటైతే నీ గేటుకాడా నీ గేటుకాడా ఈ ప్రాకులన్నీ ఎందుకమ్మా," అంది మందలో మనిషి,

"ఎక్కడ లేని నీళ్లూ నీలాటోళ్ల మొక్కలకే సాలవ్. ఆళ్లు మాత్రం ఎక్కణ్నించి తెస్తారు?" అంది సత్యవతి.

"నీకా కన్నెర్ర దేనికమ్మా, నువ్వా మొక్కలు కాప్పోతే యవసాయాలే పెంచు. మేవేం కాదన్నావా," అంది ముసలమ్మ.

"ఆగండి, ఆగండి," అంది మళ్లా అప్పాయమ్మ. ఆమె మాటలతో రెండు పక్షాలూ మళ్లా ఆగిపోయేరు.

"అయితే యింతకీ ఏటంటావమ్మా?" అంది అప్పాయమ్మ.

ముసలమ్మకు ఆ మనిషి గొంతు వినగా పక్షాలు మారిపోయినట్టు అనిపించింది.

"ఏవిటనడం?" అంది ఎదురుప్రశ్నగా.

"కాదు, నీళ్లు యిస్తానంటావా యివ్వనంటావా?" అప్పాయమ్మ గొంతు మార్చింది.

ముసలమ్మ మళ్లా సందేహంలోపడ్డది. ఇంతలో- "మీరంత పొగరుగా మాటాడితే యివ్వం. మంచిగా అడిగితే ఆలోచిస్తాం," అంది వెనకనించి మనవరాలు.

"పొగరా! పొగరా?" అంటూ అప్పాయమ్మ ఆమె కేసి తిరిగింది. "అమ్మా! మాకాడ ఏటుందని మీ దగ్గర పొగరు సూపిస్తావు?" అంది ఆశ్చర్యపోతున్నట్టు.

"ఒక అందం వుందని యిరగబాటా, ఒక సందం వుందని యిరగబాటా, లేప్పోతే మళ్లూ మాన్నేలు డబ్బూ మీకన్నా మాకు ఎక్కువుందని యిరగబాటా, ఏటి సూసుకొని మీ ముందు యిరగబడి పోతాం?" అంది అప్పాయమ్మ.

"యయన్నీ కొంత కాప్పోతే కొంతున్నా పోనీ, యిరగబడితే ఆసిపోతాది. మీ ముందు మాకు యిరగబాటా, ఆ గుంటలకేటో తెలియక అలా వాగుతారు," అంటూ ముగించింది అప్పాయమ్మ.

'అలాగన్నావు బాగుంది,' అనుకుంది ముసలమ్మ.

"మనిషి ఒక్కొక్క బిందె పట్టుకుపోండి. మళ్లా యీ ఛాయలకెప్పుడూ రాకండి," అంది కరాకండిగా నొక్కి చెపుతూ. ఆమె అలా అనడమేవిటి- అప్పాయమ్మ సొంత యిల్లులా గేటు తెరిచేసింది.

"రండ రండి," అంది తలతో అందరికీ దారి చూపుతూ. అందరూ కదిల్నా అమ్మాణీ సత్యవతీ కదల్లేదు. అది చూసి అప్పాయమ్మ రహస్యంగా కన్నుగిలిపింది.

"రండ్రా గుంటల్లారా మీరూరండి. గంగ! బతకనానికి ముందు గంగ కావాల. ఆ తరవాత పంతాలు పట్టింపులూ- ముందు నీళ్లు పట్టండి," అంది అప్పాయమ్మ.

ఆ ముష్టినీళ్లు పట్టటమా మానడమా? ఇక్కడైనా ఇంకోచోటైనా తగువుకు ముందయినా దాని తరవాతైనా ఒకళ్లను ఆడుక్కోవడం, వాళ్ల బిచ్చాలు అందుకోవడం యీ జన్మకు తప్పదు. సత్యవతి ముందుకు కదిలింది. ఆమె వెనక తవిటమ్మా, అమ్మాజీ కదిలారు.

*

"ఏంపిల్లా మరో బిందికి ఎలన్నాం, తోడొస్తావా?" అంది బిందె వాకిట్లోపెట్టి చూరులోకి దూరుతూ సత్యవతి.

ఆ పిల్ల ఆ యింటికి రావడం అదే తొలిసారి. చిన్న ఒంటి గది పట్టు. తవిటమ్మ గుమ్మంలో కూచుని బిడ్డని నెమ్మదిగా కళ్లతో కుదుపుతూ పాలు పెడుతోంది. సత్యవతిని చూపి పైట సర్దుకుంటూ., "కూకో అమ్మడూ, అల్లా పీటేసుకొని ఒక్క సీటం కూకో," అంది తవిటమ్మ.

ఆ యింటిముందో పెద్ద బండరాయుంది. దానిమీద పడ్డ ఎండ సూటిగా ఆ గుమ్మంలోకొస్తుంది. ఎండా, ఎండ పొడి కలిపి అక్కడ వూపిరాణ్ణివ్వవు. సత్యవతి ఒట్టి నేలనే కూచుంది. పైటచెంగు జార్చి ఉస్సురుమంటూ విసురుకుంటోంది.

"రోడ్డు మీద అంత సక్కగా గాలేస్తాదా, ఇక్కడ దాకలో యేసి కందులేసినట్టే!" అంది సత్యవతి.

"మరికిక్కడంతే" అంది తవిటమ్మ. ఆమె నుదుటిమీంచీ, భుజాలమీంచి, తల్లోంచి ఒళ్లల్లా చెమటలు ధారలు కడుతున్నాయి.

"ఇసినికర్ర లేదా?" అంటూ సత్యవతి దిక్కులు చూసింది.

"నేదు. ఒచ్చినకాణ్ణుండీ పోరతన్నాను. కాని ఆ మనిషికి రోజూ మతిమరుపు," అంది తవిటమ్మ.

"యీ యెండలో యెంతలేదన్నా యింకో రెండు మూడు కడవలేనా మొయ్యాల. ఇంకా యెన్ని గుమ్మా లెక్కాలో, ఎందరినేత 'సీ' అనిపించుకోవాలో? యెన్ని, తగువులో!" అంది సత్యవతి.

"యేటా యిదే వొరసా, నేప్పోతే యియ్యేడేనా?" అంది తవిటమ్మ.

"నాను పుట్టినప్పణ్నుండీ యెరుగుదును. అసలు యీ వూరు శనే యింత!" అంది సత్యవతి.

ఉండుండి పసిబిడ్డ పాలొదిలి కేరుమని యేడ వడం ఆరంభించింది. తవిటమ్మ, 'లేదు లేదం'టూ బిడ్డను ముడుకులమీద కూచోబెట్టుకొని, నాలికతో 'లోళ్ల' పాడుతూ, కాళ్లతో బిడ్డను కుదుపుతోంది. పసిబిడ్డ నిలవడంలేదు. పిడికిళ్లు బిగించి, మొహమల్లా చెండుకుంటూ కప్పెగిరిపోయేటట్టు కేకలేస్తోంది.

"ఓలమ్మో ఎంత కోపవే?" అంది తవిటమ్మ.

"ఏటంటాదీ? పాలు సాలవా?" సత్యవతి పిల్ల మొలనున్న దిష్టిపూసలవంకా, మెళ్లో వేళ్లాడే రక్షబిళ్ల వంకా చూస్తోంది.

"సరిగా సాలవు. అది కాదు అసలేడుపు; దానికి సాయం యీ సెవటొకటి. దారలు కట్టి కారుతోందా- ఉప్పగా నోట్లోకొస్తే పిల్లలొప్పుకోరు."

నోరులేని పిల్లలు ఊహలు అందరికీ తెలీవు. తల్లులకెలా తెలుస్తాయో తల్లి కాని సత్యవతి గ్రహించ లేదు.

తవిటమ్మ పైటచెంగుతో మొహం, మెడా, భుజాలూ, గుండెలూ సుబ్బరంగా తుడుచుకొని, ఏడిచే పిల్ల నోటికి స్తన్యం అందిచ్చింది. బిడ్డ శాంతించి పాలందుకుంది.

అదిచూసి సత్యవతి ఆశ్చర్యపోయింది.


"మా వొదినకి నోరులేని పిల్లలని జాలేనా ఉండదు. ఇలాగ దేనికేనా ఏడిస్తే తిడతాది కొడతాది, సొంటిపిక్కలిచ్చేస్తాది. అంతేగాని దాని కష్టచేటని ఆలో చించదు. ఒకపాలి మాయమ్మ దెబ్బలాడితే, 'నన్ను కరిస్తే నాను కొట్టనా,' అంటాది. తల్లులైనా తల్లి పోడిమి అందరికీ రాదా?" అంది సత్యవతి.

'కొందరంతే,' అనబోయి, మర్యాద కూరుకుంది తవిటమ్మ.

మరో పావుగంట గడిచేసరికి బిడ్డ మాగన్ను పడింది. పొత్తిలంగా ఎత్తుకొని ఉయ్యాల్లో వేసి, తలుపు గొళ్లెం పెట్టి బయల్దేరింది తవిటమ్మ. సత్యవతి ఆమె ప్రతి చేష్టనూ ఆశ్చర్యంగా చూస్తోంది. రోడ్డుమీద అమ్మాజీ వాళ్లకోసం ఎదురుచూస్తోంది.

కసురుకున్నా విసుక్కున్నా- కుంక్కల్నీ, పోలీసుల్నీ చూపి భయపెట్టినా, లేనివాళ్లు కలవారి నిబ్బంది పెట్టక వల్లకాదు. ఇద్దరు ముగ్గురై, ముగ్గురు పది మందిలో చేరి అవతలి పేటలోని ఓ రెండతస్థుల భవనపు సింహద్వారం వద్ద చేరేరు ఆడవాళ్లు. కథ మళ్లా మొదలు- వాళ్ళు గేటు తియ్యరు. వీళ్లు గేటు వదల్రు- ఇలా కడవరకూ...

*స్వాతి మాసపత్రిక, జూన్ 1971*



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# కారా మాస్టారి జ్ఞాపకాల్లో...




## శంకగిరి నారాయణస్వామి

బ్లూమ్‌ఫీల్డ్ హిల్స్, మిషిగన్


2002ల కథానిలయానికి ఒక డెస్క్‌టాప్ కంప్యూటర్ అమర్చడానికి శ్రీకాకుళం వెళ్లి మాస్టరుగారి కుటుంబంతో ఒక వారం పదిరోజులు గడిపాను. ఆ తర్వాత కథా నిలయం వార్షికోత్సవం అని ఇంకోసారి వెళ్లాను. మాస్టరుగారు హైదరాబాద్ వచ్చినప్పుడు మరికొన్నిసార్లు కలిశాను. ఒక ఆదివారం పూట ఆయనతో కలిసి ఆబిడ్స్ ఫుట్‌పాత్ మీద పాత పుస్తకాల అంగళ్లన్నీ చుట్టి రావడం ఒక గొప్ప అనుభవం.

మాస్టరుగారు మృదుస్వభావి. మాట కూడా బహు మెత్తన. కానీ తనకు ముఖ్యమైన విషయాల్లో చాలా పట్టు దలగా ఉండేవారు. కథానిలయం నిర్వహణ లోనూ, వార్షికోత్సవం నిర్వహణలోనూ కూడా అంతే పట్టింపుగా ఉండేవారు అని ఆయన సన్నిహితులు చెప్పేవారు. ఎవరైనా విరాళాలు ఇస్తాం అంటూ ముందు కొచ్చినా ఉన్నపళంగా తీసుకునేవారు కాదు.

ఆయనకి కుతూహలం ఎక్కువ. ఎవరైనా తనకు తెలియని కొత్త విషయం చెబితే చాలా ఆసక్తిగా వినే వారు. తాను సైద్ధాంతికంగా మార్క్సిస్టు అయినా, దానికి విరుద్ధమైన విషయాలు అయినా ఆసక్తిగా తెలుసుకునే వారు. నేను వారి కుటుంబంతో ఉన్న సమయంలో అప్పటి అమెరికా ఆర్థికవ్యవస్థ, క్లింటన్ పరిపాలన, బుష్ పరిపాలన, రాజకీయ పరిణామాలు వంటి విషయాలు బాగా మాట్లాడుకునేవాళ్లం.

కథల మాస్టారు అని పేరు పడినందుకు ఆయనకి నిజంగా తెలుగుకథ అంటే అమితమైన ప్రేమ. నిరంతరం చదువుతూనే ఉండేవారు. ఎవరైనా మంచి కథ రాశారు అంటే వెంటనే వాళ్లకి కాల్‌చేసి అభినందించే వారు.

సంపూర్ణమైన ఆయుర్దాయంతో పరిపూర్ణమైన జీవితం గడిపి, అంతే ప్రశాంతంగా వెళ్లిపోయారు మాస్టారు. ఆయన ఆరాధించిన తెలుగుకథని బతికించు కోవడమే మనం ఆయన కివ్వగలిగే నీరాజనం.




## మధురాంతకం నరేంద్ర

తిరుపతి


1985లో చిత్తూరులో జరిగిన గంగాధరం సాహితీ కుటుంబం సమావేశానికి వచ్చిన కాళీపట్నం రామారావుగారు, 'రచయిత అన్నవాడికి తన ప్రాంతమంతా తెలిసుండాలి. కళింగాంధ్రను చూడకుంటె యెలా? విశాఖరా,' అన్నారు. 1986 వేసవి సెలవుల్లో రైలెక్కి నేరుగా వాళ్లింటికే వెళ్లాను. ఆ మరునాటి నుంచీ మా పర్యటన ప్రారంభమైపోయింది.

కారాగారు రోజుకు రెండు పూటలే భోంచేసే వారు. పుదయం పదికంతా భోంచేసిబయల్దేరేవాళ్లం. ఆయన భుజానికి తగిలించుకున్న సంచిలో రెండు రోజులకు సరిపడా కారా కిళ్లీలుండేవి. మొదటి రోజున కోర్టులో కక్షిదారులమధ్య రావిశాస్త్రిగారిని కలవడమొక అపూర్వమైన అనుభవం. కోర్టు బార్ రూంలో రాంకోటిగారినీ, పూరి శివారు ఇంటిలో బలివాడ కాంతారావుగారినీ కలిశాం.

రెండోరోజున విజయనగరంలో గురజాడ జ్ఞాపకాల్ని వెతికాం. మూడోరోజు శ్రీకాకుళం వెళ్లాం. సాయంత్రం యజ్ఞం కథకు భూమికైన కారాగారి స్వగ్రామం మురపాక కెళ్లాం. వూరంతా తిప్పి చూపెట్టాక, 'యీ వూర్లోని ప్రతివ్యక్తి పైనా కథ రాయగలను. కానీ రాయవలసిన అవసరమున్న కథ మాత్రమే రాస్తాను,' అన్నారాయన. అది ఆయన నాకు నేర్పిన గొప్ప పాఠం.

1997లో కథానిలయం ప్రారంభోత్సవానికి నేనూ వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారూ శ్రీకాకుళం వెళ్లాం. సభలో వల్లంపాటిగారు, "తెలుగులో వచ్చిన అన్ని కథల్నీ పోగేస్తే వారిగేదే ముంది? దిబ్బలోంచి రత్నాలు వెదుక్కునే అవస్థ యెందుకు? ఇంత గొప్ప కథకుడికీపనెందుకు?" అని ప్రేమతోనే గౌరవంతోనే చీకాకుపడ్డారు. చాలా మంది మిత్రులూ, అభిమానులూ అప్పుడలాగే అనుకున్నారు.

అయితే ఇప్పుడు కథానిలయాన్ని చూస్తే వల్లంపాటిగారు తన అభిప్రాయం తప్పకుండా దిద్దుకుంటారు. కారాగారిలాంటి గొప్పవ్యక్తి వుండడం తెలుగు వాళ్ల అదృష్టం.




## కాసిరెడ్డి నవీన్

హైదరాబాద్


సరిగ్గా యాభై ఏళ్ల క్రితం డిగ్రీ చదువయ్యాక, గుడ్లవల్లేరులో రికామీగా తిరిగిన రోజులు. కనబడిన పుస్తకమల్లా చదివే అల వాటు అప్పటికే ఉండేది. ప్రతిరోజూ సాయంత్రం మిత్రబృందంతో పిచ్చాపాటీ కబుర్లు. వాళ్లలో శంకర్రావని ఓ చాదస్తపు పుస్తకాల పురుగు ఉండేవాడు. ఓ సాయంత్రపు కబుర్లలో ఓ కథ గురించి చెప్తూ తన్మయుడైపోయాడు. ఆ కథ తన దగ్గర ఉందని, చదువుతా నంటే ఇస్తానని అన్నాడు. తెల్లారి తీసుకొచ్చి ఇచ్చాడు. చూడగానే ఎక్కడలేని నీరసం వచ్చింది. చేతిరాతతో (అదీ కార్బన్ కాపీ. పాపం తనే కాపీ చేసుకున్నాడు) దాదాపు 60 అరఠావుల కథ. గజిబిజి రాత. అయినా రెండురోజులు ఓపిగ్గా చదివాను. ఊహూం ఎక్కలేదు. అందుకుకారణం బహుశా చేతిరాతే అనుకుంటా. మళ్లీ చదివాను. అర్థమైంది అనుకున్నా. ఆశ్చర్యపోయాను, కథ రాయ డానికి ఇంత కష్టపడాలా, ఇన్ని వివరాలు సేకరించాలా అని.

అప్పట్నించి, ఈ యాభై సంవత్సరాలుగా ఆ కథ మళ్లీమళ్లీ చదువుతూనే ఉన్నాను. చదివిన ప్రతిసారీ మొదటిసారి చదివి నప్పుడు కలిగిన ఆశ్చర్యమే. అదీ కాళీపట్నం రామారావుగారి యజ్ఞం కథకున్న ప్రత్యేకత.

అప్పుడు తెలీదు, ఆ కథ రాసినాయన్ని మరో 15 సంవత్స రాల తర్వాత కలుస్తాననీ, ఆ తర్వాత మరో 35 సంవత్సరాలు వాత్సల్యపూరిత స్నేహమాధుర్యాన్ని ఆయన దగ్గర్నుంచి పొందగల ననీ. నవంబర్ 2018లో *కథ 2017* ఆవిష్కరణ శ్రీకాకుళంలో జరిగినప్పుడే ఆయన్ని ఆఖరిసారి కలవడం; ఎకసెక్కాలు ఆడడం.

నేను, పాపినేని శివశంకర్ ప్రచురించే కథా సంకలనాలు మొదలైన రెండేళ్లకు, అంటే 92-93లో ఓ ఉత్తరం రాశారు. 'కాయలున్న చెట్టుకే రాళ్లు పడతాయి, ఆవేశపడి నోరు పారేసు కోకు, పని చేసుకుంటూ వెళ్లిపో,' అని. ఆ మాటలే మాకు మార్గ దర్శకాలు. అవే శ్రీరామరక్షగా నిలిచాయి.

నింపాదిగా కథ చెప్పటం ఆయనకే చెల్లింది. ఆయన ప్రముఖ కథలన్నీ రెండు పాయలుగా సాగేవే. పైకి కనబడేది మానవప్రవృత్తితో నడిచే కథ మాత్రమే. తరచి చూస్తే అంతర్వాహిని గా మరో కథ నడుస్తూ ఉంటుంది. అందులో సమకాలీన రాజ కీయాలు చోటు చేసుకుంటాయి. యజ్ఞం, భయం, వధ, హింస, చావు, చివర్లో రాసిన సంకల్పం, అన్నెమ్మ నాయురాలు కథ వరకు అన్నీ సమకాలీన రాజకీయ ప్రకంపనలే. ఇలా రెండు పాయలుగా కథ నడిపించగల నేర్పున్న ఏకైక రచయిత కాళీపట్నం రామారావు.

97 సంవత్సరాల నిండు సార్థక జీవితం, ఆయనే వద్దను కున్న కథల్ని మినహాయిస్తే రాసినవి పట్టుమని పాతిక మించవు. యాభై సంవత్సరాలుగా రాసింది రెండు కథలే. ఈ కాలమంతా అయితే మార్గదర్శనం, లేదా కార్యకర్తృత్వం. ఆయన రచయిత, వ్యాఖ్యాత, మార్గదర్శి, కార్యకర్త.

# అవుద్ది


## వేలూరి వెంకటేశ్వరరావు

ఫీనిక్స్ అరిజోనా




మేష్టారు తెలుగు కథకి
భయం ఇచ్చారు.
ఆ పని ఇంకెవరూ చెయ్యలేరు.

లెక్కల మేష్టారు ఇక లేరు.
మేష్టారు తెలుగు కథకి
తీర్పు ఇచ్చారు.
దానికి ఢోకా లేదు.

కథల మేష్టారు ఇక లేరు.
మేష్టారు తెలుగు కథకి
మరొకరెవరూ చెప్పలేని
మహా సంకల్పం చెప్పారు.

కారా ఇక లేరు
ఎన్నో వందల కథకులకీ
ఊరికే స్నేహం పంచి ఇచ్చారు.

కారా మేష్టారు
కథానిలయం
అందరికీ ఇచ్చారు
అది ఒక మహా యజ్ఞం.

ఆ వాటిక నిరంతరం
వేడిగా వెలిగేట్టు
చేసే బాధ్యత
తెలుగుకథకులందరిదీనూ!

తెలుగు కథ అవుద్ది
ఇంకా ఇంకా
గొప్పదవుద్ది

పైనుంచి చూస్తూ
తథాస్తు
అంటారుగా
కారా!

సూరపనేని రాధాకృష్ణమూర్తిగారికి కృతజ్ఞతలతో...



# కథాసాహిత్యం పై శ్రీ కాళీపట్నం రామారావు...

ఇంటర్వ్యూ: పాపినేని శివశంకర్

*కవిత్వంతో పోలిస్తే ఈ మధ్య కథారచన క్షీణించినట్టు కన్పిస్తోంది. కారణమేమిటి మాస్టారూ?*

**కా.రా:** కథారచన క్షీణించలేదు. రాశి పెరగటంవల్ల అలా కన్పిస్తోంది. వెనక తక్కువ పత్రికలుండేవి. పుట్టిన రచనల్లో మంచివి ఆ పత్రికల్లో కన్పిస్తుండేవి. ఇటీవల సాహిత్యంలో పెట్టుబడి ప్రవేశించింది. కొత్తకొత్త పత్రికలు వచ్చాయి. ప్రచురణరంగంలో sophistication వల్ల పత్రికల సంఖ్య పెరిగి ఎక్కువ రచనలు అవసరమయ్యాయి. అందువల్ల కథాసాహిత్యం పలచనైనట్టు కన్పించవచ్చు.

*మంచి కథల సంఖ్య తగ్గలేదా?*

**కా.రా:** కొంత. సాహిత్యంలో పెట్టుబడి ప్రవేశించిన తర్వాత వేగంగానూ, ఎక్కువగానూ ప్రతిఫలం యిచ్చే నవలల్ని మాత్రమే పబ్లిషర్లు పోషిస్తూ వచ్చారు. మంచి కథలు రాయగల వాళ్లు కూడా కొందరు నవలారంగంలోకి ప్రవేశించారు. కొత్తతరం కొద్దిమంది తప్పిస్తే ఏకంగా ఆదిలోనే సవలలమీద దృష్టి పెడుతున్నారు.

*కథ, నవల- వీటిల్లో ఏది రాయడం కష్టం?*

**కా.రా:** నేనింతవరకు కథలే రాశానుగాని నవలలు రాయలేదు. కథ రాయటమే కష్టమంటారు. అయితే నవలలు రాయని కథకుడు ఆ మాట అనటం భావ్యం కాదు.

*మీ దృష్టిలో మంచి కథ యెలా వుండాలి?*

**కా.రా:** చదివింతర్వాత జీవితం గూర్చిన మన అవగాహనను కొంతైనా పెంచగలిగితేనే మంచి కథ.

*కథని నిర్వచిస్తారా?*

**కా.రా:** కథ విషయంలో ఎవరి నిర్వచనం వారిదేలా వుంది. కాగా ఆ పని సాహితీ శాస్త్రజ్ఞులు చెయ్యాలి.

*మీ అనుభవం నుంచి చెప్పొచ్చుకదా?*

**కా.రా:** కథను నిర్వచించలేను. ఎలా పుడుతుందో చెప్పే ప్రయత్నం చేస్తాను. ఏవో అనుభవాలు రోజూ జీవితంలో తారసపడతాయి. ఎంతోకొంత ఆలోచన రోజూ చేస్తూనే ఉంటాం- జీవితం గురించి. ఇవీ ఇలాటివన్నీ జ్ఞాపకాల పొరల్లో పదిలపడి ఉంటాయి. కొన్ని కొన్ని అనుభూతులూ, అనుభవాలు లేదా సంఘటనలూ హృదయాన్ని గాఢంగా తాకుతాయి. అలా, వాటి ప్రేరణవల్ల మనో ప్రపంచంలో ఓ సంచలనం పుడుతుంది. ఆవేశితులమవుతాం. ఒక్కో అప్పుడు ఆ ఆవేశిత స్థితి నుండి ఏదేనా ఒక కథ బీజరూపంలో కనిపిస్తుంది. ఆ బీజంలో అంతర్లీనంగా ఓ వేదనా, అప్పుడు ఆ క్షణంలో వ్యక్తమైన ఓ నూతన వాస్తవం ఇమిడి వుంటాయి. మనకి మాత్రమే వ్యక్తాలైన ఆ రెండింటినీ పాఠకులకు కూడా వ్యక్తం చెయ్యాలనే ప్రయత్నంలో కథ ఏర్పడుతుంది.

*కథలో ఏయే అంగాలుంటాయి? వాటి ప్రాధాన్యం ఎలాంటిది?*

**కా.రా:** ఒక కథను వ్యక్తీకరించటానికి ఒకటిగానీ ఒకటికన్న ఎక్కువకానీ సంఘటనలుంటాయి. వాటికవసరమైన సన్నివేశాలు ఆ సంఘటనలకి కారణమవుతాయి. ఈ సంఘటనలుగానీ సన్నివేశాలుగానీ కొన్ని పాత్రల మధ్య (పాత్రలన్నీ సజీవాలే కానక్కర్లేదు) జరుగుతాయి. వీటన్నింటినీ కొన్ని వర్ణనలు, కొన్ని సంభాషణల ద్వారా వ్యక్తీకరిస్తారు. ఈవిధంగా సాంగోపాంగమైన మొత్తం కథంతా ఏదో ఒక భాషలో వ్యక్తమౌతుంది. ఆ భాషతోసహా పైన చెప్పుకున్న కథాంగాలన్నింటినీ సృష్టించే లేదా కల్పించే రచయిత దృక్పథం దాని రూపాన్నేకాక సారాన్ని కూడా నిర్ణయిస్తుంది.

*వెనకటి కథకుల్లో మీకు ప్రేరణ యిచ్చిన వారెవరు?*

**కా.రా:** తెలుగులో రాసిన రచయితలెందర్నో చదివాను. టాగూర్, శరత్‌బాబు, చలం, శ్రీపాద, విశ్వనాథ, గోపీచంద్ మొదలైనవారి నుంచి ఎలా రాయవచ్చో తెలుసుకున్నాను. మరికొంతమంది నుంచి ఎలా రాయకూడదో తెలుసుకున్నాను. తద్వారా నా పద్ధతి నేనేర్పరచుకున్నాను. జీవితాన్ని అవగాహన చేసుకోవటానికి ఉపయోగపడ్డ రచనల్లో ప్రధానమైనవి కుటుంబరావుగారివి. జీవితానికి సాహిత్యానికి ఉండే సంబంధం గురించి చాలావరకూ రావిశాస్త్రిగారి ద్వారా తెలుసుకున్నాను. నేను శ్రద్ధగా పరిశీలించిన కథకుల్లో చాసోగారొకరు.

*ఇటీవల వెర్రితలలు వేస్తున్న సాహిత్యధోరణుల గూర్చి మీరేమనుకుంటున్నారు?*

**కా.రా:** నా చిన్నప్పటినుంచి సాహిత్యధోరణులు తరంగాలు తరంగాలుగా మారటం నాకు తెలుసు. ప్రతిసారి చదివేవారూ, రాసేవారూ, మంచి చెడ్డల గురించి పట్టించుకునేవారూ ఆందోళన చెందటం. ఒక్కొక్క సామాజిక పరిణామం ఒక్కొక్క కొత్త ధోరణికి కారణమౌతుంది. వెనకే సూచించినట్టు ప్రచురణ రంగంలో పెద్దెత్తున పెట్టుబడి ప్రవేశించటం ఈనాటి సాహిత్యధోరణలకు ఒక ప్రధానమైన కారణమని నేననుకుంటాను.


*రచనల్లో ఆడబిలిటీ వుండాలంటూ కొందరు పాప్యులర్ రచయితలు చేసే వాదం విన్నారా?*

**కా.రా:** సరళమైన భాష, బలమైన వ్యక్తీకరణల ద్వారా రచనల్ని చదివించొచ్చు. చదువరి నీచాభిరుచులను తృప్తిపరచటం ద్వారా కూడా ఆ ఘనకార్యం సాధించవచ్చు. ఎవరికివారే తన మార్గం ఉత్తమమనుకుంటారు.

*కొత్తగా వస్తున్న కథా రచయితలకు మీ సలహా ఏమిటి?*

**కా.రా:** ఏ కాలం రచయితలైనా ఆ కాలానుగుణ్యమైన రచనలే చేయాలి. విషయం చెప్పే తీరు ఏదైనా - పాత వాళ్ల నుండి మెళకువలేతప్ప పద్ధతులు నేర్చుకోకూడదు. సాహితీలోకంలో ఈనాడు కన్పిస్తున్న ఒరవడి, అవ్యవస్థ చూసి సైర్యం కోల్పోనక్కర్లేదు. రచయితలకు ప్రధానంగా కావాల్సింది ఆత్మ విశ్వాసం.

*పాపినేని శివశంకర్ సంపాదకత్వంలో వచ్చిన చినుకు మాసపత్రిక, ఫిబ్రవరి 1988 సంచికలో ప్రచురితం*






# భీమిలీలో చలంగారి ఆశ్రమం

వైజాగ్‌లో ఎయిర్‌పోర్ట్‌లో లేండయిన హైదరాబాద్ ఫ్లైట్ దిగిన మేం కారెక్కాక "భీమిలి నోవాటెల్ హోటలుకెళ్ళు," అనేసి డ్రైవర్‌కి చెప్పేం.

అక్కడ్నుంచి ఇరవై ఎనిమిది కిలోమీటర్లంట భీమ్లీ.

రోడ్డుకి కుడిపక్కన సముద్రం, ఎడం పక్కన ప్రకృతి అందాలూ మధ్య మధ్యలో టౌన్లయిపోతున గ్రామాలు.

కారు ముందు సీట్లో టీఎన్నార్‌గారు కూర్చున్నాడు. వెనకాల తాడిశెట్టి వెంకట్రావుగారూ, నేనూ.

ఐడ్రీమ్స్ వాళ్లు నన్ను ఇంటర్వ్యూ చేస్తారంట.

నాకిష్టంలేదా ఇంటర్వ్యూ.

ఈమధ్య నాకు సక్సెసేముందని, నా దగ్గర విశేషాలేమున్నాయనీ?

"ఊరుకో అన్నా, నువ్వన్నీ అలాగే అంటా మూలెక్కడో దాక్కుంటావ్. టీఎన్నార్‌గారు మంచి క్వశ్చనీర్ తయారుచేసుకున్నాడు నీకోసం," అంటా తన ఖర్చుల మీద ఇంత దూరం తీసుకొచ్చేడీ వెంకట్రావుగారు.



గ్లాసులు దించెయ్యడం వల్ల చప్పుళ్లు చేస్తా కారులో దూరిపోతున్న గాలినీ, చుట్టూ జారిపోతున్న వాతావరణాన్ని చూస్తున్న టీఎన్నార్, "చాలా హాయిగా ఉంది," అన్నాడు.

"భీమిలిలో ఇంకా హాయిగా ఉంటుంది," అంటా సముద్రాన్ని చూస్తున్న వెంకట్రావు, "అబ్బ! ఎంత నీలంగా వుందన్నా సముద్రం!... చెన్నైలో ఇలా గుండదేంటీ?" అన్నాడు.

"ఇక్కడ సముద్రం లోతు చాలా ఎక్కువ సార్," అన్నాడు కారు డ్రైవరు.

భీమిలి ఊళ్లోకొచ్చిన కారు బోయవీధి దాటి బీచ్ రోడ్ వేపెళ్తుంటే మత్స్యకారుల ఇళ్ల ముందు ఎండ బెట్టిన చేపల వాసన.

అవన్నీ దాటుకుని బీచ్ రోడ్లో వెళ్తున్న కారు లోంచి తల బయటపెట్టిన నా కళ్లు తెగ వెతుకు తున్నాయి.

నా పక్కకి చూసిన వెంకట్రావుగారు, "ఏంటన్నా?" అన్నాడు.

"ఈ రోడ్ మీద మహర్షి సిన్మా షూట్ చేస్తున్న రోజుల్లో చలంగారి ఆశ్రమం చూసేను," అన్నాను.

"అలాగా."

"తెల్లచీరలో ఇంటి ద్వారబంధం ముందు కూర్చుని సముద్రాన్ని చూస్తున్న సౌరీస్‌గారిని దూరం నించే చూసేను."

"దగ్గరకెందు కెళ్లలేదన్నా?"

"వెళ్తే మా షూట్ ఆగిపోతుంది గదా!...



అపుడావిడ్ని చూడ్డం జరగలేదు. ఆ తర్వాత కాలం చేసేరు.''

''సరే, మనం రూముల్లోకెళ్లి ఫ్రెషప్ అయిం తర్వాత ఓ సారెళ్లొద్దాం వారి ఆశ్రమానికి,'' అంటా వెంకట్రావుగారంటుండగా నోవాటెల్ హోటల్లోకెళ్లి పోయింది కారు.

*

ఆ హోటల్లో ప్రతి రూమూ సీ ఫేసింగ్ వచ్చేలా ప్లాన్ చేసేరు ఆర్కిటెక్ట్స్. కాఫీషాపు, యోగాహాలు, జిమ్ము- ఒకో ఫ్లోర్లో ఒకోటీ అన్నీ సీ ఫేసింగే. రోడ్డు పక్కన విశాలమైన స్థలంలో ఎంత బాగా కట్టేరు. 'అసలీ బీచ్ రోడ్లో ఇంత విశాలమైన స్థలం ఎలా దొరికిందీళ్లకి?' అనుకుంటుండగా, 'రెడీ అయితే షూట్‌కి బయల్దేరదాం,'' అంటా ఇందాక మేమొచ్చిన కారు డ్రైవరుతో కబురుచేసేడు టీఎన్నార్‌గారు.

విపరీతమైన గాలి. చాచిపెట్టి కొడ్తున్న కెరటాలు ఆ బండరాయి పైకెక్కుతుంటే ఇదే భీమిలి బేక్‌డ్రాప్‌లో చలంగారు రాసిన 'జీవితాదర్శం' నవల గుర్తుకొస్తుంది. దేశికాచారి, లాలస, మాల్వంకర్, నరసింహం, సింహ కేరెక్టర్లు గుర్తుకొస్తున్నాయి. ఆ పాత్రలన్నీ ఈ ప్రాంత మంతా నిజంగానే కలతిరిగిన ఫీలింగ్ కలుగుతుంది.

చలంగారు... నా చిన్నప్పుడు నాకు పరిచయం అయిన చలంగారు.ఇప్పుడీ భీమ్లీలో అలా దూరం నించెళ్లి పోతున్నట్టనిపిస్తుంది.

ఆగిన ఐ డ్రీమ్స్ వాళ్ల యూనిట్ వేన్‌లోంచి రెండు కెమేరాలు, లైట్లు ఇంకా స్విచ్‌బోర్డులు, రిఫ్లెక్టర్లూ దింపుతున్నారు.

అందర్నీ రెడీ చేసేసి ఇంటర్వ్యూ మొదలెట్టిన టీఎన్నార్ నవ్వుతానే అడుగుతున్నాడుగానీ కొన్ని ప్రశ్నలకి నేను సూటిగా సమాధానాలు చెపితే, నాకు సంబంధించిన కొందరు హర్టయ్యే ప్రమాదం వుంది రేపు. అందుకని పొడిగా తేల్చేస్తున్నాను.

గంటన్నర పైనే జరిగింది షూట్.

సన్‌సెట్ తర్వాత నడుచుకుంటా రోడ్ క్రాస్ చేస్తున్నప్పుడు ఎదురైన ఆ మనిషినాపి, ''చలంగారి ఆశ్రమం వుండాలీ ఏరియాలో. ఎక్కడో తెల్సా?'' అన్నాను.

''చలంగారా, ఆయనెవరు?'' అన్నాడా యంగ్ మేన్.

ఎవరో ఈ మనిషికి చెప్పడం వేస్టనుకున్న నేను ఏం మాటాడకుండా రిసెప్షన్‌లో వున్న డేవిడ్‌సన్ అనే ఎంప్లాయినడిగితే, ''నేనీమధ్యే హైదరాబాద్ నించొచ్చే న్సార్,'' అన్నాడు.

*

తెల్లవారుఝామునే లేచి హోటల్ ఎదురుగా వున్న బీచ్‌లో తిరుగుతున్నాను. ఒడ్డునున్న విగ్రహాలూ, లైట్ హౌసూ, మేం దిగిన నోవాటెల్ హోటలూ చీకటిని కప్పేసుకున్నాయి.

సముద్రం హోరు. నిన్న సాయంత్రం ఇంటర్వ్యూ చేసిన రాయి మీద కూర్చుని చీకట్నే చూస్తుంటే నేను తిరువణ్ణామలై ఆశ్రమంలో, 'నాన్నగారూ' అని పిల్చిన చలంగారూ, ఆయన జీవితాదర్శం నవలలో దేశికా చారి యంగ్ వైఫ్ లాలస గుర్తొస్తుంది...

యెవరామె? అతనికి రెండో పెళ్లా? ఆమె ఆ చీకట్లో గంతులేస్తా తిరుగుతుంటే వయసులో వుందని

అర్థమవుతుందిగానీ అందంగా వుందో లేదో ఆ సగం వెన్నెల్లో తెలీడం లేదు. ఎవరూ ఇటు రారనుకుందో ఏంటో బట్టలు కూడా సరిగా వేసుకోలేదు. ఈ అర్ధరాత్రి ఎవరూ లేనట్టే కలతిరుగుతున్న ఆమె చుట్టూ ఏదో మిస్టరీ... నడుస్తుంటే పెద్ద మొగలి పొద అడ్డమొచ్చింది. ఇదేంటీ బీచ్ ఒడ్డుకెట్లా వచ్చిందీ మొగలి పొద?

ఆనాటి భీమిలి వాతావరణాన్ని వర్ణించిన తీరు అద్భుతం... నాకు తెల్సి చలంగారంత గాఢంగా భీమిలిని ఇంకే రచయితా ఇష్టపడలేదేమో!... ఇంతా జేస్తే ఆయనీ భీమిలిలో ఉన్నది కేవలం తొమ్మిదంటే తొమ్మిది నెలలు మాత్రమే. ఎన్నో జన్మల సంబంధం ఉన్నట్టు రాశారు. ఈ భీమిలి అసలు పేరు భీముని పట్నం. ఆయన మట్టుకి 'భీమ్లీ ... భీమ్లీ' అంటారు.

ఆయన గురించి రకరకాల ఆలోచనలు. ఆయనే తిరువణ్ణామలై వెళ్లకపోతే ఆయన్లోనే రమణ భగవాన్ ఆవహించకపోతే ఇంకా ఎన్నిసార్లొచ్చేవారో ఈ భీమ్లీ అనిపించింది. భీమ్లీలోనే స్థిరపడియేవారని కూడా అనిపించింది.

ఆనాటి ఆయన తిరువణ్ణామలై ప్రయాణం...

*

1936లో తూర్పు గోదావరి జిల్లా దంగేరు వాస్తవ్యులైన చింతా దీక్షితులుగారితో సరదాగా షికారు కెళ్లినట్టు తిరువణ్ణామలైలో ఉన్న ఆ రమణాశ్రమానికి కెళ్లేరు చలం.

దారిలో ఆ రమణ భగవాన్ కోసం పళ్లు కొనమంటే కొనన్నారు. వెళ్లేక భగవాన్ ముందు సాష్టాంగ పడమంటే పడనన్నారు. భగవాన్ ముందు కూర్చున్న మనుషుల్ని చూస్తున్నకొద్దీ చిరాగ్గా వుంది. ఎప్పుడెళ్లిపోదామా అనిపిస్తుంది.

"ఈ రమణమహర్షి ఏదో దివ్యపురుషుడు, ఏకంగా మనుషుల్నే మార్చేస్తాడన్నారు. మరి ఇన్నేళ్ల మట్టి ఆయన్ని అంటి పెట్టుకున్న ఈ జనాల మొకాలేంటలాగున్నాయి?" అనడిగితే,

ఏ సమాధానం చెప్పకండా నవ్వేసేరు దీక్షితులు గారు.

తిరిగెళ్లిపోతాను అంటే రెండో రోజు మధ్యాన్నం దాకా వుంచేసేరు.

గుంపులు గుంపులుగా నుంచునున్న భక్తులు, కొండమీది కెళ్లి తిరిగొస్తున్న భగవాన్ని దూరం నించి చూస్తా గుసగుసలాడుకుంటున్నారు.


ఒక గుంపు వెనకనించి భగవాన్ వస్తుంటే పక్కకి తప్పుకుంటున్నారందరూ.

ఆయనొస్తున్న దారికి ఎదురుగుండా నిలబడున్న చలం, తప్పుకుపోతార్లే అనుకుంటా అడ్డంగా నిలబడుంటే పక్కకి లాగేసేరు దీక్షితులుగారు.

దాటి వెళ్లిపోతున్న భగవాన్ చలాన్ని చూసి ఒక గొప్ప చిరునవ్వు నవ్వి, వెళ్లిపోయేరు.

అంతే...

తనకి తెలీకండానే గిరిప్రదక్షిణ చేసొచ్చిన చలం, హాలులో వేదపారాయణ పూర్తవ్వగానే తనకి తెలీ



కుండా, 'ప్రాణరమణా' అని పాడుతుంటే చుట్టూ వున్న జనం రెప్పార్పకుండా చూస్తున్నారు చలాన్ని.

తిరుగు ప్రయాణమయ్యేకా భగవాన్ ముందు కెళ్లి, 'నేను వెళుతున్నాను,' అని చలం సణిగితే భగవాన్ చిరునవ్వు.

'నువ్వెళ్లిపోతే నాకేం తోస్తుందిక్కడ. నేనెంత ఒంటరినైపోతానో!' అని భగవాన్ అన్నట్టు.

చలం కాళ్లాడలేదింక... కదల్లేదింక.

*

బాగా తెల్లారిపోయింది..

భీమ్లీ రోడ్డుకా పక్కనున్న లైట్‌హౌస్, తలమీద కాకి వాలిన నిలువెత్తు నల్లటి బొమ్మ. జనాలు, వాహనాలూ పల్చగా తిరగడం మొదలవ్వడంతో ఆ గోల, ఇంతసేపూ నిశ్శబ్దంలో అందంగా వినిపించిన అందమైన సముద్రపు హోరుని మింగేస్తుంది.

స్కూటర్ మీదెళ్తున్న మనిషినాపి చలం ఆశ్రమం అనడిగితే, "విన్నానండీ, క్లాక్‌టవర్ దగ్గర అడిగి చూడండి," అంటా గేరు మార్చుకునెళ్లిపోయేడు.

ఆ బీచ్ రోడ్లో డచ్ సమాధుల్నీ, పోలమాంబ గుడినీ చూసుకుంటా ఆ క్లాక్‌టవర్ వేపెళ్తుంటే ఆ జీవితాదర్శంలో దేశికాచారి... అనంతపురం నించొచ్చిన టూరిస్టులకి భీమ్లీ చరిత్ర చెప్పడం గుర్తుకొస్తుంది. ఈ అందమైన భీమ్లీలో సూర్యోదయం, సూర్యాస్తమయం



అమ్మవారికి చేసే పూజల్లాగుంటాయంట. ఈ భీమ్లీ సముద్రం దగ్గర నక్షత్రాలూ చెంద్రుడూ చాలా దగ్గరగా కనబడతాయంట... భీమిలిని ఎంత గొప్పగా ప్రేమించేరు చలంగారు. ప్రేయసి కంటే గొప్పగా ప్రేమించేరు కదూ...

చాలా బిజీగా పరుగుల్లాంటి నడకల్తోనూ, సైకిళ్ల మీదా స్కూటర్ల మీదా అక్కడక్కడా కార్ల మీదా పోతున్న జనాన్నడుగుతుంటే ఎవరూ సరిగా చెప్పడంలేదు. బాగా వయసైన ఒక ముసలాయన మట్టుకి, "బీచ్ రోడ్‌లో వుందిగదా," అంటా వెళ్లిపోయేడు.

ఆనాడు నేను మహర్షి తీసిన ఆల్సామెరేన్ లిమిటెడ్ ప్రాంతం నించి డచ్ సమాధులు, ఎమ్మెస్ గెస్ట్‌హౌసు, పోలమాంబ గుడి, అయ్యప్ప గుడి, నోవాటెల్ హోటలూ దాటేసి ఆ చలం ఆశ్రమాన్ని వెతుక్కుంటా వెళ్తుంటే ముక్కుకి తగిలిన చేపల వాసనకి ఆ బోయవీధి దగ్గరాగేను.

*

సముద్రం కనిపిస్తున్న నేనుండే రూమ్ బాల్కనీలో పెట్టేరు షూట్.

అక్కడ కొంతసేపు చేసేకా టాప్‌ఫ్లోర్ టెర్రెస్ మీదున్న స్విమ్మింగ్ పూల్ దగ్గర కెళ్లేం.

దూరంగా కనిపిస్తున్న సముద్రంలో నీళ్లు నీలం. ఈ స్విమ్మింగ్ పూల్లో నీళ్లు నీలం. ఆకాశం నీలం. మొత్తం నీలంమయం. ఆ సమయానికి నీలమయి అని పేరు పెడితే చాలా బాగుంటుంది అనిపించింది.

తెల్లటి కెరటాల్తో ఒడ్డుని తాకుతున్న ఆ సముద్రాన్ని చూస్తుంటే మళ్లీ జీవితాదర్శం... కెరటాల తలల మీద తెల్లటి నురుగుని వదలలేక ముక్కలై కరిగిపోతుంది.

దూరంగా అంతులేని అగాధం... అంతంలేని ఆ సముద్రం వంక చూస్తూంటే పెద్ద దిగులు...

చాలాసేపు జరిగిన ఇంటర్వ్యూలో సగం పూర్తయ్యిందంట. మిగతాది అరకులో.

తెల్లవారుఝామునే ప్రయాణం.

*

లిఫ్ట్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌కొచ్చి రిసెప్షన్ వేపెళ్తుంటే కదిరి జగన్ అనే ఆయనొచ్చేరు.

ఆయన్దీ వూరే. మమ్మల్ని తీసుకొచ్చిన తాడిశెట్టి వెంకట్రావుగారి ఫ్రెండ్. నన్నాయనకి పరిచయం చేసేరు వెంకట్రావుగారు.

రెండు మాటలయ్యేకా, "ఈ ఊళ్లో ఉన్న ఒక ప్లేస్ గురించి ఎవర్నడిగినా సరిగా చెప్పడంలేదు జగన్ గారూ!" అన్నాను.

"నేనీ వూళ్లోనే పుట్టేను... నన్నడగండి," అన్నాడు జగన్.

"మా మహర్షి షూటింగ్ రోజుల్లో చూసేను, ఈ రోడ్‌లో గుడిపాటి వెంకటాచలంగారి ఆశ్రమం ఉండేది," అన్నాను.

"అలాగా" అన్న జగన్ కొన్ని సెకెన్లాగి... "ఇపుడు మనం నిలబడి ఉన్నది ఆ ఆశ్రమం ఉన్న ప్లేస్‌లోనే," అన్నాడు.

అర్థంగాని నేను... "ఏంటీ?" అన్నాను.

"ఆ ఆశ్రమాన్ని కొని పడగొట్టేసి ఈ నోవాటెల్ హోటల్ కట్టేరు."

"చలంగారి ఆశ్రమం పడగొట్టేసేరా... ఆ ఆశ్రమం ఉన్న స్థలం ఇదేనా!!"

"ఔను... నేరెళ్ల వలస కాలనీలో కొత్తగా ఇంకోటి కట్టేరుగానీ అందులో ఎవరూ ఉంటున్న జాడలేదు..." అంటా ఇంకా ఏదో చెప్పుకుంటాపోతున్నాడుగానీ నాకేం వినబడ్డంలేదు.





'అస్తమించే సూర్యుడి
కడపటి కిరణం వలె
శాంతిగా మృతి పొందే
యోగి పెదవుల మీది
చిరునవ్వు వలె
వాడిపోతున్న పద్మం
చివరి సౌరభం వలె
దూరమౌతున్న రైలు కిటికీ లోంచి
అనాయాచితంగా బైటికి జార్చిన మీచెయ్యి
ఇది అంతం కాదు
ఇది

"నువ్వు, నా ప్రేమని కోరావు. కానీ నీకు నామీద ప్రేమలేదు. అయినా నా జీవితం నిన్ను పట్టుకునే వేళ్లాడుతుంది. నువ్వు తప్పించుకోవాలని పెనుగులాడుతున్నకొద్దీ ఆ గొలుసు కొక్కేలు కర్కశమౌతున్నాయి.

నా నిరాశ నీకు భయంకరమైన సహచరిగా తయారైంది. నీనించి వచ్చే అల్పమైన వరాలని గట్టిగా పట్టుకుని నిన్ను అశ్రుగుహాంతరాళంలోకి గుంజుతోంది.

నా స్వేచ్ఛని నువ్వు ధ్వంసం చేశావు. పగిలినదాని ముక్కలతో నీ కారాగారాన్ని నిర్మించుకున్నావు."

ఇదే స్థలంలో కూర్చుని ఇదంతా రాసిన ఆ చలంగారి ఆశ్రమాన్ని కూల్చేసేరా!!

ఆ స్థలంలోనే ఇప్పుడు నేను నిలబడి ఉన్నానా!!!



# కొసరి పాటల కొసరాజు

**కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.**

**కొసరాజు రాఘవయ్యగారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు' సినిమాతో గానీ జరగలేదు. 'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారితీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.**

**మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.**

# కమలాకర కామేశ్వరరావు సినిమాలు

భారతీయ తత్వానికి ఐక్యతకు విశ్వాసాలకు సంప్రదాయాలకు పట్టుగొమ్మలైన రామాయణభారతాదులను సమున్నతంగా తెరకెక్కించడంలో అలనాటి తెలుగు కళాకారుల ప్రతిభ అద్వితీయం. ఈ ఘన వారసత్వాన్ని మనకు అందించిన స్రష్టలలో అగ్ర తాంబూలం 'పౌరాణికబ్రహ్మ' కమలాకర కామేశ్వర రావుగారికే చెందుతుంది.

తొలిరోజుల్లో కృష్ణాపత్రికలో ప్రామాణికమైన సినీ సమీక్షలు చేసి పేరు తెచ్చుకున్న కమలాకర కామేశ్వర రావును 'టాకీ పులి' హెచ్.ఎం.రెడ్డి రోహిణి సంస్థలోకి గృహలక్ష్మి (1938) సినిమా తీసే సమయంలో ఆహ్వానించారు. అక్కడ కె.వి. రెడ్డితో మంచి స్నేహం కుదిరింది. మనిద్దరిలో ఎవరు ముందు దర్శకులు అయితే వారు రెండోవారిని సహాయకుడిగా తీసుకోవాలి అనేవారట కె.వి.



వాహినీలో ముందు బి.యన్. రెడ్డి దగ్గర, తర్వాత వాహినీ విజయాసంస్థల్లో కె.వి. రెడ్డి దగ్గర సహాయ కుడిగా పనిచేసిన తర్వాత ఆయనకు దర్శకుడిగా మొదటి అవకాశం విజయావారి నాలుగో సినిమా చంద్రహారం (1954)తో లభించింది.

చంద్రహారం, తర్వాత తీసిన పెంకి పెళ్లాం (1956), పరాజయం పాలైనా, ఆయన దర్శకత్వ ప్రతిభను గుర్తించిన ఎన్టీఆర్ పాండు రంగ మహాత్మ్యం (1957) దర్శకత్వ బాధ్యతను అప్పగించారు. అంతకు ముందు సంవత్సరమే మాయాబజార్, వినాయకచవితి సినిమాల్లో కృష్ణభగవానుడి పాత్ర వేసి అఖండకీర్తిని ఆర్జించిన రామారావును పాండురంగ మహాత్మ్యంలో గొప్ప భక్తుడిగా చూపించి ఘనవిజయాన్ని అందుకున్న కమలాకర, తర్వాత వెనుదిరిగి చూడలేదు.

ఆయన దర్శకత్వం వహించిన మహాకవి కాళిదాసు (1960), మహామంత్రి తిమ్మరుసు (1962) ఉత్తమ ప్రాంతీయ చిత్రాలుగా రాష్ట్రపతి రజత పతకాలు అందుకున్నాయి. ఇక నర్తనశాల (1963) జాతీయస్థాయిలో రెండవ ఉత్తమ చిత్రంగా రాష్ట్రపతి పురస్కారాన్ని అందుకోవడమేగాక, 1964లో జకార్తాలో జరిగిన మూడవ ఆఫ్రో-ఏషియన్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించబడి ఎస్వీ రంగారావుకు ఉత్తమనటుడిగా అవార్డును, చిర యశస్సును సంపాదించిపెట్టింది.

తెలుగు పౌరాణికాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడమేకాక ఈరోజు కళాఖండాలుగా మనం చెప్పుకునే చాలా సినిమాలకు కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించారు. అడపాదడపా సాంఘికాలు తీసినా ఆయనకు ప్రధానంగా కీర్తి తెచ్చి పెట్టినవి, ఆయన చివరివరకు తీసినవి, ఆయన పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేవి పౌరాణికాలు.

తెలుగు సినిమా స్వర్ణయుగంలో రామారావు, రంగారావు, సావిత్రి, జమున, అక్కినేని వంటి గొప్ప తారాబలం, వర్చస్సుగల కళాకారులు ఆయన దర్శకత్వంలో అద్భుతంగా ఆవిష్కరించబడ్డారు.

అసమాన కౌశలం కల నాట్యతార ఎల్. విజయ లక్ష్మికి తెలుగులో గుర్తుండిపోయే పాత్రలన్నీ కామేశ్వర రావు దర్శకత్వంలోనే వచ్చాయి అంటే అతిశయోక్తి కాదు.


ఈరోజు ఎక్కువగా చెప్పుకోని గొప్పనటుడు ముదిగొండ లింగమూర్తికి తిమ్మరుసు, పాండవ వనవాసం సినిమాల్లో మర్చిపోలేని పాత్రలు సమ కూరాయి. పాండవ వనవాసంలో దుర్యోధనుడు, శకునిగా రంగారావు, లింగమూర్తిల నటన, డైలాగ్స్ హైలైట్.

తర్వాతతరంలో దర్శకేంద్రుడిగా కీర్తిగాంచిన కె. రాఘవేంద్రరావు తొలుత సహాయదర్శకుడిగా పని చేసింది కూడా ఈ సినిమాలోనే. రాఘవేంద్రరావు కామేశ్వరరావును గురువుగారు అనేవారట.

ముఖ్యంగా కథానాయకుడిగా రామారావు, దర్శకుడిగా కామేశ్వరరావు భాగస్వామ్యం గొప్ప వైభవం. (రామారావు నటించిన చివరి సినిమాల్లో రాఘవేంద్ర రావుకు కూడా ఇటువంటి విజయపరంపరతో కూడిన భాగస్వామ్యమే ఉండటం విశేషం.)

మహాభారతంలోని విరాటపర్వం కడు రస రమ్యంగా చిత్రీకరించిన నర్తనశాల సినిమాకోసం, కొసరాజు వ్రాసిన ఏకైక గీతం సరసాలు ఉలికింప... ఇంతకు ముందు చూసాం. కామేశ్వరరావుగారితో ఆయన పనిచేయడం అదే మొదటిసారి.

మాధవీ ప్రొడక్షన్స్ వారి అపూర్వ పౌరాణికం పాండవ వనవాసం (1965), భారతంలోని సభా పర్వంలో కొంతభాగం, అరణ్యపర్వం కలిపి తీయ బడింది. ఘంటసాల సంగీత దర్శకత్వంలో వచ్చిన గొప్ప సినిమాల్లో కూడా ఇది ఒకటి. పాటలన్నీ రస గుళికలే.




ఇందులో కూడా కొసరాజు ఒకే పాట రాశారు. మొగిలీ రేకుల సిగదాన... అన్న ఈ అద్భుతమైన పాట సాహిత్యం చూడండి.

వనవాసక్లేశంలో వున్న పాండవులను చిన్నబుచ్చ టమే ఉద్దేశంగా మందీమార్బలంతో ఘోషయాత్రకు వెళ్లిన కౌరవులు, యజ్ఞదీక్షలో వున్న పాండవుల ఆశ్ర మానికి దగ్గరలోనే డేరాలు వేసి వారికి వినబడేటట్టుగా నృత్యగానాలతో సంబరం చేసుకునే సన్నివేశం. వారి సమక్షంలో అక్కడి గోపాలురు, గోపికలు పాడేపాట



మొగలిరేకుల సిగదాన మురుడీ గొలుసుల చినదానా
రావే సిలక ఏమే ఈ అలక

చిలిపిచూపుల చిన్నోడా చెవులా పోగుల పిల్లోడా
బాబూ నీ గోలా నా వూసూ నీకేలా

కొసరి కొసరి రమ్మంటేనూ
ఇసురుకుంటు అటు వురికేవూ
ఓయ్ ఇసురుకుంటు అటు ఉరికేవూ

ఏటినీళ్ల కెడుతుంటే పైట పట్టుకొని గుంజావూ
పైట పట్టుకొని గుంజావూ!
సరసానికి చేశానే - ఓ
వరసలాడి మురిశానే - ఊ
నలుగురిలోనా కొంటెతనాన
నవ్వులపాలు చేశావూ ॥చిలిపి॥

బుద్ధి తెలిసేనే వయ్యారీ ముద్దు తీర్చవే ఒకసారి
ఓయ్! ముద్దు తీర్చవే ఒకసారి
వగలమారి మొనగాడా హెచ్ వదలకోయి యిక నా నీడ
వదలకోయి యిక నా నీడ
ఇద్దరమొకటైతేను - ఎడమే లేకుంటేను
అలకలు తీరా వులకలు మీరా కమ్మగ కాలం గడిచేనూ

చిలిపి చూపుల చిన్నోడా - మొగలీ రేకుల సిగదానా
హోహోహో - ఒయ్య యహూలిరియకుయ్య
కుయ్య! కుయ్య! ఔరే!

ఇది. ఈ పాటకు అభినయించిన గోపికే భావి హిందీ సీమ స్వప్నసుందరి హేమమాలిని.

సాహిత్యపరంగా ఆద్యంతం ఆహ్లాదకరంగా ఉంటుంది పాట. మురిడీ గొలుసులు అంటే చేతులకు వేసుకునే అలంకారాలు. తన సంగీతంతోనూ (ఎల్ ఆర్ ఈశ్వరితో కలిసి) గానంతోనూ ఈ అందమైన పాటను ఆకాశానికి తీసుకువెళ్లారు ఘంటసాల. సరసానికి చేశానే, వరసలాడి మురిసానే అన్నమాటలను ఎంత గారంగా అన్నారో. సముద్రాల రాఘవాచార్యుల వారు వ్రాసిన ఎన్నో గొప్ప పాటల మధ్య మంచి సంగీత సాహిత్యాలతో సన్నివేశబలం కూడా తోడై మానస ఫలకాల మీద నిలిచిపోయే పాట ఇది.

**2**

నర్తనశాల తీసిన రాజ్యం పిక్చర్స్ వారే 1966లో శకుంతల సినిమా తీశారు. ఈ కథ భారతంలో ఆది పర్వంలో వస్తుంది. ఈ సినిమాకు ఆధారం మాత్రం మహాకవి కాళిదాసు వ్రాసిన అభిజ్ఞాన శాకుంతలం. కమలాకర కామేశ్వరరావు తీసిన మహాకవి కాళిదాసు లో అభిజ్ఞాన శాకుంతలం ఎలా రచింపబడిందో అందమైన రూపకల్పన చేశారు. ఆయనే మళ్లీ శకుంతల తీయడం విశేషం.




ఈ సినిమాలో కొసరాజు రెండు పడవ పాటలు వ్రాసారు. మొదటిది సెంగాయి గట్టిన చిన్నది... సాహిత్యం చాలా బాగుంటుంది.

సెంగాయి కట్టిన సిన్నదీ శారడేసి కళ్లు వున్నదీ
మనసులోన అది ఏమో ఏమో అణిసిపెట్టుకొంటున్నదీ
సగము సిగ్గుతో వున్నదీ సొగసు దాచుకుంటున్నదీ
ఆపలేని బల్ తాపుతోటీ అంగలారుస్తూ ఉన్నదీ॥
సముదరయ్యతో సేతులు గల్పను శంగనాలు తీయు గంగమ్మలాగా
దూరాన వున్న మొగుడుకోసము ఆరాటపడుతూ వున్నదీ॥
ఏరు పోటు మీద వున్నదీ గాలిపాటు బాగ వున్నదీ
ఒడ్డుకు జేరే దెప్పుడెప్పుడని ఉరకలు వేస్తూ వున్నదీ॥

పల్లెవారి పలుకుబడి అమోఘంగా కుదిరిన ఈ పాటలో భర్తను చేరడానికి బయలుదేరిన శకుంతల మనసులోని ఆరాటాన్ని ఏటిపోటుకు పోలికగా చెప్పడం బాగుంటుంది. చెంగనాలు అంటే గంతులు, ఆటలు. ఈ పాటలోనే దుష్యంతుడు ఇచ్చిన ఉంగరం జారి నీళ్లలో పడిపోతుంది. ఆమెకు రాబోయే కష్టాలు సూచిస్తూ ఏరుపోటు మీద ఉన్నది, గాలిపాటు బాగ ఉన్నది అని అందంగా వ్రాసారు కొసరాజు.

స్వీయ సంగీత సారథ్యంలో సాహిత్యానికి పూర్తి న్యాయం చేస్తూ ఘంటసాల అద్భుతంగా పాడారని వేరే చెప్పక్కర్లేదు.

అయితే ఆ రోజుల్లో ఒక పత్రికలో వచ్చిన ఒక సమీక్షలో సగము సిగ్గుతో ఉన్నది, సొగసు దాచు కుంటున్నది, ఆపలేని బల్ తాపము తోటి అంగ లారుస్తూ ఉన్నది... అని పడవవాడు ఒక పరాయి స్త్రీ గురించి, కాబోయే రాణి గురించి పాడటంలోని ఔచిత్యాన్ని ప్రశ్నించారు. నిజమే అనిపిస్తుంది ఈ దృశ్యాన్ని చూసినప్పుడు.

పాతాకాలంనాటి బెమ్మదేవుడా
మా జాతకాలు రాశావా బెమ్మదేవుడా
పచ్చ, పాతంగ గీశావా బెమ్మదేవుడా॥

కోటలోన కులకమని ఆళ్లకు రాసి,
యేటిమీన బతకమని యీళ్లకు గీసి,
పైన వుండి సూశే ఓ బెమ్మదేవుడా,
బలే మంచి తాతవయ్యా బెమ్మదేవుడా॥

గంజిలోని కుప్పుగల్లు కరువో కరువూ,
కట్టుకోను పాతగుడ్డ కరువో కరువూ
గాలానికి శేపపిల్ల కరువో కరువూ
మతిమల్లిన నీదంతా ఒకటే దరువూ,

ఏ పూటకాపూట గండాలయ్యా,
గుప్పెట్లో పాణాలు వుండాలయ్యా!
ఆకలైన లలేకుండ శెయ్యరాదా
అన్నమైన నోటికి అందియ్యరాదా,

బొచ్చెపిల్ల పడకుంటె బువ్వే లేదయ్యో
కొర్రమీను శిక్కకుంటె కూరేలేదయ్యో
ఉత్తాశేతుల పోతే పస్తేనయ్యో
ఒక్క వాలగమ్మనిస్తే మొక్కేమయ్యో॥




కేవలం పాట వింటే మాత్రం ఇది గొప్ప పాటే.

పైన చెప్పిన పడవ పాట కథకు కీలకమైన శకుంతల ఉంగరం పోగొట్టుకునే సన్నివేశంలో వస్తే రెండో పాట పాతకాలంనాటి బెమ్మదేవుడా... అంతే కీలకమైన ఉంగరం జాలరివాళ్లకు దొరికే దృశ్యం కోసం వ్రాసింది.

వినోద ప్రధానమైన పాట అయినా, సాహిత్య పరంగా చరణాలన్నిట్లోనూ ఒక చక్కని తూగు, అందమైన అంత్యప్రాసలు, చివరి చరణంలో యతులు ఇటువంటి మామూలు పాటలో కనబడటం బలే ఆహ్లాదాన్ని ఇస్తుంది. రమణారెడ్డి, రేలంగి, బొడ్డపాటి మొదలైనవారు నటిస్తే మాధవపెద్ది, పిఠాపురం, రాఘవులు బృందం గానం చేశారు. చాలావరకు సీరియస్‌గా సాగే సినిమాలో వీరి సన్నివేశాలు కొంచెం రిలీఫ్ ఇస్తాయి.

3

మహీజా ఫిలింస్ వారి వీరాంజనేయ (1968) సినిమాలో పేరుకు తగ్గట్టుగా ఆంజనేయుడి కోణం





*వచ్చావా! జతకాడా నావాడా!*
*నీసరి ఎవ్వరు లేరురా! నీదాననేరా!*

*అద్దము నోడించు నీ ముద్దుమోము దిద్దినట్లున్నాదిరా!*
*కండ ఉందిరా! గుండె లేదురా!*
*ఎందుకు? బెదురెందుకు? ఎవ్వరైన నవ్విపోరా ॥వచ్చా॥*

*బాపురే మాచేత చిక్కావులేరా! బయటికి పోలేవురా!*
*బ్రహ్మచారివా? పెళ్లియాడవా?*
*చూడరా! మాటాడరా! పంతాలు చాలు రారా! ॥వచ్చా॥*

నుంచి జనరంజకంగా కథ చెప్పబడుతుంది. త్రేతా యుగంలో రామాయణం, ఉత్తరరామాయణం, తర్వాత ద్వాపరయుగంలో భారతం మొదలైన ఇతిహాసాల్లో చిరంజీవియైన హనుమంతుడి కథల సమాహారంగా మలచబడిన ఈ సినిమా, మల్లాది రామకృష్ణ శాస్త్రిగారి చివరి సినిమాగా చాలామందికి తెలుసు. ఈ సినిమాకు కథ, మాటలు కాక పాటలు కూడా చాలా భాగం మల్లాది వ్రాసారు. పాటలలో సముద్రాల రాఘవాచార్యుల పేరు కూడా ఇందులో మనకు కనపడుతుంది. ఈ ఇద్దరు మిత్రులు, సహమహారచయితలు, ఈ సినిమా విడుదల నాటికి కీర్తిశేషులైపోయారు.

కొసరాజు ఈ సినిమాకు రెండు పాటలు వ్రాయగా అందులో వచ్చావా జతగాడా... అన్నపాట చాలా బాగుంటుంది.

సీతాన్వేషణలో దక్షిణ దిక్కుకి వెళ్లిన వానర వీరులు డస్సిపోయి నీటికోసం, ఆహారంకోసం, వెదుకుతూ ఒక బిలంలోకి ప్రవేశిస్తారు. అక్కడ స్వయంప్రభ అనే తాపసి వారిని ఆదరించి ఆతిథ్యమిస్తుంది.

అయితే ఆమె శాపగ్రస్తురాలైన ఒక గంధర్వ కాంత అని హనుమంతుణ్ణి పెళ్లాడమంటుందని కూడా కథలున్నాయి. ఈ కథనే సినిమాలో వాడుకున్నారు. ఆ సందర్భంగా ఈ పాట వస్తుంది. బ్రహ్మచారి అయిన హనుమంతుడిని ఆటపట్టిస్తూ సరదాగా ఉండే ఈ పాటను రాజేశ్వరరావు స్వరపరచగా ఎల్లారీశ్వరి ఎప్పటిలాగే హుషారుగా పాడారు.

అలాగే రామలక్ష్మణులను పాతాళానికి తీసుకుపోయి దేవికి బలి ఇవ్వబోతుంటే హనుమంతుడు రక్షించడం కూడా ఒక గాథ ప్రచారంలో ఉంది. ఆ సన్నివేశం కోసం మమ్మేలు మా తల్లి మాంకాళి మాంకాళి... అన్న ఒక పాట కూడా కొసరాజు ఈ సినిమాకు రాశారు.

## 4

వీరాంజనేయ తీసిన మహీజా ఫిలిమ్స్ నిర్మాత సిహెచ్ ప్రకాశరావు తర్వాత వీనస్ మహీజా పిక్చర్స్ పేరుమీద బాలభారతం (1972) తీశారు. ఈ సినిమాకు కూడా కమలాకర కామేశ్వరరావు దర్శకుడు, రాజేశ్వరరావు సంగీత దర్శకుడు. (ఇంతకు ముందు వ్యాసంలో యశోద కృష్ణ సినిమా వివరాలు చూశాం. అది కూడా ఈ సంస్థ తీసిందే)



ఈ సినిమా అంతా చిన్నపిల్లలతో తీసి కమలా కర కామేశ్వరరావు విజయం సాధించడం విశేషం. పాండవులు, బలరామకృష్ణులు, కౌరవులు అందరూ పుట్టడం, వారి బాల్యక్రీడలు, విద్యాభ్యాసం, మత్సరాలు, మొదలైనవన్నీ చూపిస్తూ, (గాంధారి మట్టి ఏనుగుతో వ్రతం చేసుకుని తనను పిలవకపోతే) ఐరావతం తెప్పించుకొని కుంతీదేవి గజలక్ష్మి వ్రతం చేసుకోవడం తో కథ ముగుస్తుంది.

బాలభారతం సినిమాలో మొదటి పాట వగల మారి మామయ్యో వయ్యారి మామయ్యో... కొసరాజు వ్రాసిందే.

*వగలమారి మామయ్యో వయ్యారి మామయ్యో*
*ఆటలన్నీ కట్టిపెట్టు ఓరయ్యో*
*నీ బతుకంత బైటేస్తా! నిలపెట్టి దులిపేస్తా ॥వగల॥*

*అగ్నిసాక్షిగా నన్ను జేసుకుంటివీ*
*నా నెత్తిమీద ఒకదాన్ని తెచ్చిపెడితివీ*

*ఆలిమీద ఆలి దేవుళ్లకైన వుంది*
*ఈ మనిషికుంటె తప్పా నీ గోల యేంది అప్పా*

*ఓసోసి జింగిరీ వయ్యారి జింగిరీ*
*గొంతు చించుకుంటరేంది ఓ లమ్మీ*
*ఆ మారాజులింటారు మానొచ్చుకుంటారు*

*కులుకూ తళుకూ అంత సూపినావే*
*కుర్రోణ్ణి వల్లోన వేసినావే ఈ కుర్రోణ్ణి వల్లోన వేసినావే*

*మొల్లోన చెయ్యివేసి నేనేమీ పిలువలేదు*

*ఏహే... సిగ్గులేనిదాన, చెప్పావు పోవె జాణ ॥ఓసోసి॥*

*నా వాడివైతే నా యెంట రావోయ్*
*నామీద మనసుంటే ఏలుకోవోయ్*
*నన్నేలుకోవోయ్*
*నన్నేలుకోవోయ్*

*కుంతెమ్మ, మాదిరమ్మ కలిసున్నవారు చూడు*
*అటుచూసి నేర్చుకోండి... చక్కంగ నడుచుకోండి*
*ఓసోసీ జింగిరీ వయ్యారి జింగిరీ*
*మనలో మనకెందుకే తగవూ చిందేసుకొందాము*
*జైకొట్టి పోదాము జైకొట్టి పోదాము*



పాండురాజు తన రాణులు ఇద్దరినీ వెంట బెట్టుకుని వేటకి వెళ్లినప్పుడు అక్కడి జనులు వీరి గౌరవార్థం ఏర్పాటుచేసిన వినోదం ఇక్కడ సన్నివేశం.

సాహిత్యం, సంగీతం, గానం (పిఠాపురం, ఎల్లారీశ్వరి, జిక్కి) పోటాపోటీగా ఉంటాయి. పాటలో సందర్భానికి తగినట్టుగా మారాజులింటారు మానొచ్చు కుంటారు అని తగువులు ఆడుకునే ఇద్దరు భార్యలను అతను నివారించడం, వల్లో వేసుకున్నావు అని ఒకామె అంటే, మొల్లో చెయ్యి వేసి నేను పిలవలేదు అని జవాబు, కుంతినీ మాద్రినీ చూసి నేర్చుకోమని అతను తెలివిగా చెప్పటం, పల్లవిలోని వగలమారి మామయ్య వయ్యారి మామయ్య, ఓసోసి జింగిరీ వయ్యారి జింగిరి లాంటి మాటలు- ఇవన్నీ చాలా బాగుంటాయి.

వీరాంజనేయ సినిమాకి మల్లాదిలాగా బాల భారతం సినిమాకి ఆరుద్ర మాటలేకాక చాలావరకు పాటలు వ్రాసారు. ఇందులో ఏకలవ్యుడి వృత్తాంతం కూడా ఉంది.

ఏకలవ్యుడు విలువిద్యలో సాధించిన కౌశలం గురించి తెలుసుకున్న ద్రోణుడు అతడిని చూడటానికి వెళితే అక్కడ గురువుకు స్వాగతం చెబుతూ గూడెం వారు పాడే కొసరాజు పాట వచ్చిండోయ్ వచ్చిండు ఒజ్జ దేవర వచ్చిండు...

ఏకలవ్యుడికీ, అతని తండ్రికీ అచ్చ తెలుగు



*వచ్చిందోయ్ వచ్చిందూ- ఒజ్జదేవర వచ్చిందూ- మా విద్దెల గురుడూ వచ్చిందూ మన కోనకు తానై వచ్చిందూ అహ కన్నుల పండుగ చేశిందూ!*

*అద్దిరభన్నా - హైసరబజ్జా - భళారేభళ్లా - ఓరల్లా!*

*రాక రాక వచ్చిందురా - మా రాజులు కొలిచే పుంజురా*
*పాతాళంలో గంగనుదీసి పాదాలను కడగాలిరా*
*తప్పెటగొట్టీ, తాళంబట్టీ శంకులు వూదీ*
*శింగినాదముల సంబరాలు చేద్దామురా*
*పూలదండ వేద్దామురా ॥వచ్చిందోయ్॥*

*సాటిలేని గురికాడురా ముక్కంటి తోటి సరిజోడురా*
*ముక్కువచూపి మదిలో నిలిచీ విద్దెలు నేర్పిన వేలుపురా!*

*ఇంతటివోడూ యిలలోలేడూ*
*తోడు తోడుగా జోడు జోడుగా*
*అయ్యకు హారతి పడదామా*
*బతుకంతా కానుక చేద్దామా ॥వచ్చిందోయ్॥*

మాటలతో సంభాషణలు వ్రాసారు ఆరుద్ర. ఉదాహరణకి ఏకలవ్యుడు ద్రోణుని ఒజ్జ అని సంబోధిస్తాడు. ఒజ్జ అంటే పురోహితుడు, గురువు అని అర్థాలు.

ఆరుద్ర సంభాషణలు వ్రాసిన తీరుకు అనుగుణంగా కొసరాజు తన పాట నడిపించడం ఇక్కడ చూడొచ్చు. ఒజ్జ దేవర, విద్దెల గురుడు, రాజులు కొలిచే పుంజు, సాటిలేని గురికాడు, ముక్కంటితోటి సరిజోడు, విద్దెలు నేర్పిన వేలుపు, మొదలైన పదాలతో సాగే గురుస్తుతి అచ్చ తెలుగులో బలే అందంగా ఉంటుంది.

చివరిలో అయ్యకు హారతి పడదామా బతుకంతా కానుక చేద్దామా అని ఏకలవ్యుడు అనటం, తర్వాత జరగబోయే దాన్ని సూచించి బాధ కలిగిస్తుంది.

## 5

భారతంలోని ఆది, సభ, అరణ్య, విరాటపర్వాలు కమలాకర కామేశ్వరరావు తెరకెక్కించిన విషయాలు చూశాం. ఆయన దర్శకత్వంలో హీరో కృష్ణ తీసిన కురుక్షేత్రం (1977) సినిమా భారత యుద్ధం ప్రధానాంశంగా ఉంటుంది. మరో ఇతిహాసం రామాయణం విషయాలతో ఉన్న వీరాంజనేయ చూశాం.




ఇవికాక సురేష్ ప్రొడక్షన్స్ వారి సినిమాల గురించి చూసినప్పుడు ప్రస్తావించుకున్న శ్రీకృష్ణ తులాభారం కూడా కామేశ్వరరావు దర్శకత్వం వహించిందే. అంతేకాక శ్రీకృష్ణతత్వాన్ని ఆవిష్కరించే శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణావతారం సినిమాలకు కూడా కామేశ్వరరావు దర్శకత్వం చేసారు.

ఇవిగాక కెరియర్ చివరిరోజుల్లో ఈ పౌరాణిక బ్రహ్మ భక్తి సినిమాలు కూడా కొన్ని తీశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాహాత్మ్యం (1980), శ్రీదత్త దర్శనం (1986) వంటివి విజయవంతమయ్యాయి. ఈ కోవలోనిదే మరో చిత్రం శ్రీ వినాయక విజయము (1979).

వినాయకుడి జననానికి ముందు గజాసుర

శుభోజ్జయం-శుభోజ్జయం
మహాప్రభూ గంగిరెద్దులవాళ్లం
భూలోక, భువర్లోక, స్వర్గలోక, మహాలోక,
జనలోక, తపోలోక, సత్యలోకాలను
అతల, వితల, సుతల, తలాతల, రసాతల, మహాతల
పాతాళలోకాలు తిరిగి మా విద్యను ప్రదర్శించి
బహుమానాలు పొందాం - మీ ఖ్యాతి విని,
మీ దర్శనానికి వచ్చాం!
మా విద్యను తిలకించాలి ప్రభులూ!

డూ-డూ-డూ బసవన్నా భళిరా అందెల బసవన్నా
ఏడేడూ పదునాల్గులోకముల మెప్పించావుగదరన్నా ॥డూ॥

ప్రభువుగారికి దణ్ణంపెట్టు - ప్రతాపమంతా చూపెట్టు
గజ్జెలు ఘల్లనగంతులు వెయ్ వినోదాలతో వింతలు చెయ్
రత్నకంబళం కప్పిస్తారూ బంగారపు తొడు వేయిస్తారూ ॥డూ॥

విష్ణువు మోహిని రూపుతో చేసిన నృత్యవిలాసం చూడండి
నటరాజుగ శివమూర్తి చేసినా నాట్యకౌశలం తిలకించండి
గంధర్వులె మా ఆటపాటలకు సిగ్గుతో తలవంచాలండీ
కర్మవశమున మేము వేషాలు వేశాము
దేశదిమ్మరులమై యాచింప వచ్చాము ॥డూ॥

ధాటి గల్గినా ధర్మప్రభువులు - ఓహో - ఓహో మాట
తప్పనీ మహారాజులూ - ఓహో - ఓహో
అడిగిందానికి కాదనబోరు - ప్రాణమైనా ఇచ్చేస్తారూ!
పరమశివుని నిజగర్భంలో దాచుకున్న శివభక్తులు మీరూ ॥డూ॥

సాంబ సదాశివ - శంభో శంకర పరమ దయాకర



భక్తవశంకర నందివాహనా - నాగభూషణా
ఫాలలోచనా - భయ విమోచనా కాలకూట -
విషకంఠాభరణా - చంద్ర చూడహే - గిరిజా రమణా

శ్రీకర శుభకర - త్రిపురాసురహర - సురగణ వందిత
మ ఉనిజన సన్నుత - ఓం నమశ్శివాయ! ఓంనమశ్శివాయ
శివ శివ శివ శివ - శత్రుభయంకర
హర హర హర హర హర - వ్యాఘ్రాంబరధర
జయ జయ జయ జయ - జగదోద్ధారా ॥ఓం నమ॥

అండపిండ బ్రహ్మాండమునంతా
నిండియున్న అఖిలాండేశ్వరా
దీనులగాచే దీనశరణ్యా భక్తులబ్రోచే పరమపావనా
మా మొర వినవా రావా రావా
శంభోశంకర సాంబసదా శివ-శంభోశంకర సాంబసదా శివ
హర హర హర హర శంభోశంకర
శంభోశంకర సాంబసదా శివ

గర్భంలో ఉన్న శివుని బయటకు రప్పించడానికి బ్రహ్మ విష్ణువులు, నంది, ఇతర ప్రమథగణాలు గంగిరెద్దుల వారి వేషాల్లో గజాసురపురానికి వెళతారు.

ఈ సన్నివేశం కోసం కొసరాజు ఒక గంగిరెద్దుల వారి పాట వ్రాసారు. ఈ వ్యాసంలో చివరిగా ఈ పాట చూద్దాం.

రకరకాల వృత్తుల వాళ్ల పాటలు కొసరాజు వ్రాసినవి, మంచివి, ఎన్నో ఉన్నాయి. ఆ కోవలో ఈ పాట కొంచెం అరుదైనది. వచ్చిన గంగిరెద్దులవాళ్లు సామాన్యులు కారు. పదునాల్గు భువనాలు నిజంగానే చూసినవాళ్లు. మోహిని నృత్యం, నటరాజు తాండవం ఇవన్నీ ప్రత్యక్షంగా చూశారు. విధివశాత్తు ఈ వేషాలు వేయాల్సి వచ్చింది. వాళ్లు కోరబోయేది గజాసురుడి ప్రాణాన్ని. అతను ఆడి తప్పనివాడు, అడిగితే నిజంగా ఇస్తాడు.


ఈ విషయాలన్నీ పైకి అతిశయోక్తులుగా ఉంటాయి. చూస్తే నిజంగా ప్రతి విషయం స్వభావోక్తి. ఇలా రెండు రకాలుగానూ సందర్భోచితంగా చక్కని సాహిత్యం. అంతేకాక పాట చివర్లో వచ్చే శివస్తోత్రం ఏ సముద్రాలో వ్రాసినట్టుగా ఉంటుంది. రామకృష్ణ, రమోలా, బృందం పాడిన ఈ పాటకు మల్లీ రాజేశ్వర రావు సంగీత దర్శకత్వం చేశారు.

(సశేషం)



శ్రీ అట్లూరి & జలపతి

# పెద్ద సినిమాలకు వాళ్లే కావాలి




తెలుగు రాష్ట్రాలను, అమెరికాని మాత్రమే దృష్టిలో పెట్టుకొని ఒకప్పుడు తెలుగు చిత్రాలను రూపొందించేవారు. ఇప్పుడు భారతదేశం అంతా తెలుగు సినిమాలకు మార్కెట్ వచ్చింది. దాంతో 'పాన్ ఇండియా సినిమా' అనే మంత్రాన్ని మనవాళ్లు జపిస్తున్నారు. దానికి తగ్గట్లే కీలకమైన పాత్రలకు ఇతర భాషల్లో పేరొందిన నటీనటులను తీసుకుంటున్నారు. పెద్ద సినిమాలకు హీరోయిన్లు బాలీవుడ్ భామలను తీసుకునే పద్ధతి చాలాకాలంగా ఉంది. అయితే, ఇప్పుడు మరీ ఎక్కువ ప్రజాదరణ, అధిక పారితోషికం తీసుకునే కథానాయికలను, నటులను తీసుకుంటున్నారు. ఒక్కో భామ కనీసంగా 5, 6 కోట్ల రూపాయలు తీసుకుంటుంది. మరికొందరు భామల పారితోషికం 15 కోట్లపైనే. అయినప్పటికీ, తెలుగు నిర్మాతలు వెనుకంజ వెయ్యడం లేదు. ఎంతైనా ఇస్తామంటున్నారు.

### పరభాషా తారల ఆకర్షణ

హీరోయిన్ల విషయమే కాదు 'విలన్', కీలకమైన ఇతర పాత్రలకు కూడా ఇతర భాషల్లో హీరోలుగానో, పెద్ద తారలగానో క్రేజున్న వారిని రప్పిస్తుండడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

### ఫహాద్ ఫాజిల్

మలయాళ చిత్రసీమలో ఫహద్ ఫాజిల్ స్థానమేంటో చెప్పక్కర్లేదు. 80, 90లలో మోహన్‌లాల్ ఎలా ఉండేవారో, ఇప్పుడు ఫహద్ ఆ స్థానాన్ని ఆక్రమించారు. వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ఒటిటి



తరంలో మలయాళ సినిమా గతిని తిప్పిన కథా నాయకుడు ఫహద్ ఫాజిల్. అక్కడ హీరోగా ఆయనకి గొప్ప ప్రజాదరణ ఉంది. అలాంటి హీరోని తెలుగు తెరకి పరిచయం చేస్తున్నారు సుకుమార్.

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తీస్తున్న పుష్ప రెండు భాగాల్లో ఫహద్ ఫాజిల్ ప్రతినాయకుడి తరహా పాత్రలో దర్శనమిస్తారు. బాహుబలి సినిమాలో రానా తరహా పాత్ర. ఫహద్‌కి దాదాపు 8 కోట్ల పారితోషికం ఇచ్చేందుకు అంగీకరించారు. మొదటి భాగంలో ఆయన పాత్ర తక్కువే. రెండో భాగంలోనే ఎక్కువగా కనిపిస్తారట. అయినా... 8 కోట్లు ఇస్తున్నారు. ఫహద్ రాకతో ఈ సినిమాకి 'పాన్ ఇండియా' ఇమేజ్ మరింతగా పెరిగింది. తమిళ, మలయాళ ప్రాంతాల్లో ఈ సినిమాకి కలిసొస్తుంది.

## విజయ్ సేతుపతి

ఇటీవలి కాలంలో తెలుగునాట ఒక్కసారిగా పేరు తెచ్చుకున్న తమిళ నటుడు విజయ్ సేతుపతి. అద్భుతమైన నటనకు మారుపేరు విజయ్ సేతుపతి. ఏ పాత్ర అయినా అవలీలగా చేస్తారు. ఉప్పెన సినిమాలో ప్రతినాయకుడు పాత్రలో విజయ్ సేతుపతి అదరగొట్టారని చెప్పక్కర్లేదు. ఉప్పెన విజయానికి ప్రధాన కారణాల్లో విజయ్ సేతుపతి పాత్ర ఎక్కువే. ఈ సినిమాకి ఆయన 5 కోట్ల పారితోషికం తీసుకున్నారు. ప్రకాష్‌రాజ్, రావురమేష్ లాంటి నటులను తీసుకుంటే



కోటిన్నరలోపు అయిపోతుంది.

కానీ 5 కోట్లు ఇచ్చి విజయ్ సేతుపతితో విలన్ పాత్ర చేయించటానికి కారణం... ప్రేక్షకులని ఆకట్టుకోవాలంటే కొత్తగా చేసినట్లు చూపించాలి. అది ఉప్పెన విషయంలో మరోసారి రుజువైంది. ఒకప్పుడు ప్రకాష్ రాజ్ ఈ తరహా పత్రాలు చాలా చేశారు. ఆయనలాంటి వారు చేస్తే అది సాధారణం అయిపోతుంది.

పాతసారా కొత్తసీసాలో మెరవాలంటే ఇలా ఇతర భాషల్లో పేరొందిన, క్రేజున్న నటుల్ని తీసుకోవాలి. అదే ఇప్పుడు నడుస్తున్న ట్రెండ్.

## ఆలియాభట్

రాజమౌళి తీస్తున్న ఆర్ ఆర్ ఆర్ చిత్రంలో హీరోలు ఎన్టీఆర్, రామ్‌చరణ్. కానీ కీలకమైన ఇతర పాత్రలేవీ తెలుగువారికి దక్కలేదు. హీరోయిన్లుగా



బాలీవుడ్ నుంచి అలియాభట్‌ని, విదేశాల నుంచి ఒలివియా మారిస్‌ని రప్పించారు. మరో కీలకపాత్రలో అజయ్‌దేవగన్ నటిస్తున్నారు. అలియాభట్ బాలీవుడ్‌లో అగ్ర కథానాయకి. సినిమాకి 10 నుంచి 15 కోట్ల వరకు తీసుకుంటుంది. రాజమౌళి సినిమాకి బడ్జెట్ పరిమితులు ఉండవు. ఆమెకి భారీగానే ముట్టచెపుతున్నారు.


అలాగే, అజయ్‌దేవగన్ సినిమాకి 30 కోట్లవరకు అందుకుంటారు. కానీ ఈ సినిమాలో ఆయనది అతిథి పాత్ర. అయినప్పటికీ 10 కోట్లు అయినా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ఇద్దరి రాకతో బాలీవుడ్ మార్కెట్‌లో సినిమాని ప్రచారం చేసుకునేందుకు, పెద్ద మొత్తాలకు అమ్ముకునేందుకు సౌలభ్యం దక్కింది.

## అమితాబ్

మహానటుడిగా పేరొందిన అమితాబ్‌బచ్చన్ ఇప్పటికే తెలుగులో సైరా సినిమాలో గురువు పాత్ర పోషించారు. అలాగే, మనం సినిమాలో ఒక రెండు నిమిషాలు కన్పిస్తారు. ఈ సినిమాల్లో నటించినందుకు అమితాబ్ ఒక్క పైసా తీసుకోలేదు. కేవలం చిరంజీవి, నాగార్జునలతో ఉన్న స్నేహం, అనుబంధంవల్ల నటించారు. కానీ ఇప్పుడు, ప్రభాస్ నటించనున్న కొత్త సినిమాలో పెద్ద పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకి ఆయన భారీగానే పారితోషికం అందుకుంటున్నారు.

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తీస్తున్న సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్‌ని తీసుకోవడానికి కారణం కూడా పాన్ ఇండియన్ మార్కెట్ కోసమే.





## దీపికా పదుకోన్

పైన పేర్కొన్న ప్రభాస్-నాగ్ అశ్విన్ సినిమాలోనే హీరోయిన్‌గా నటించనుంది దీపికా పదుకోన్. ఆమె బాలీవుడ్‌లో సినిమాకి 20 కోట్లు తీసుకుంటుంది. తెలుగులో నటించేందుకు మరింత ఎక్కువ అడిగిందట. 25 కోట్ల వరకు ఇచ్చేందుకు ఒప్పుకున్నారు నిర్మాత అశ్వనీదత్. దీపికా, అమితాబ్‌ల రాకతో ఈ సినిమా స్థాయి పెరిగింది.

## సునీల్‌శెట్టి

ఒకప్పుడు బాలీవుడ్‌లో హీరోగా మంచి స్థానంలో ఉన్న సునీల్‌శెట్టి ఇప్పుడు తెలుగులో ప్రతినాయకుడిగా మారిపోయారు. ఇటీవల విడుదలైన మోసగాళ్లు చిత్రంలో కనిపించారు. రాబోయే గని సినిమాలో కూడా ఆయనే విలన్.

ఇప్పటికే మలయాళ సూపర్‌స్టార్‌లు మమ్మూట్టి (యాత్ర), మోహన్‌లాల్ (జనతాగ్యారేజ్, మనం), హీరో దుల్కర్ సల్మాన్ (మహానటి) తెలుగులో నటించారు. తమిళం నుంచి ఆర్య అడపాదడపా వస్తున్నాడు. కన్నడ సీమలో హీరోగా వెలుగొందుతోన్న ఉపేంద్ర తెలుగు వారికి చిరపరిచితులు. సన్నాఫ్ సత్యమూర్తి సినిమాలో కీలకపాత్ర పోషించిన ఉపేంద్ర ఇప్పుడు వరుణ్‌తేజ్ హీరోగా రూపొందుతోన్న గనిలో కూడా కనిపించనున్నారు. ఒకప్పుడు రోజా సినిమాలో హీరోగా దేశమంతా పేరు తెచ్చుకున్న అరవింద్‌స్వామి ధ్రువ సినిమాతో తెలుగులో ప్రతినాయకుడిగా పరిచయం అయ్యారు. ఇప్పుడు సర్కారువారి పాటలో కూడా ఆయన్ని తీసుకునే ఆలోచనలో ఉన్నారట.

ఇలా ఇతర భాషలకు చెందిన ప్రముఖ నటులు, హీరోలు, హీరోయిన్లను తెలుగు పెద్ద సినిమాల్లో, పాన్ ఇండియా చిత్రాల్లో నటింపచేస్తున్నారు. వారిని ఒప్పించేందుకు ఎంత డబ్బు అయినా చెల్లిస్తామంటున్నారు మన నిర్మాతలు.

# In Memoriam



**Smt. Prameela Apuri**
**Sept 6, 1943 May 28, 2021**

It is with great sorrow that we inform of the passing of Smt. Prameela Apuri on Friday May 28, 2021. She was born to Late Raghavendra Rao Arekapudi and Chandramma (Lingam) of Angaluru near Gudivada. She did her post-graduation in History from Osmania University in 1965. She worked in the State Bank of India from 1965 to 1990 and retired as branch manager. She moved to the United States in 1990 and worked for the City of Chicago until 2017. During her stay in Chicago, Prameela volunteered in various organizations such as TTA, TANA, and Chicago Sahiti Mitrulu.

She is survived by her husband Harinath Apuri, brothers Bapu Arekapudi, Sarwagna Chowdary, sister Indira, son Bhaktavatsala of Fort Wayne, daughter Veera of Lemont and grandchildren Sameera and Vivek.

**Harinath** 3127921200
**Bhakta** 2606256205



# టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలు

గత ఏడాది తెలుగు చిత్రసీమ ఎలాంటి సమస్యల్లో ఇరుక్కుందో అదే పునరావృతమైంది. కరోనా రెండో వేవ్ కారణంగా చిత్రపరిశ్రమ కార్యకలాపాలన్నీ ఆగిపోయాయి. షూటింగులు రద్దు. థియేటర్లు బంద్. మళ్లీంల ఓటిటి వేదికలే దిక్కయ్యాయి. చిన్నచిత్రాలు, 'ఇండి' మూవీస్ ఇప్పటికే ఆ వేదికలపై స్ట్రీమ్ అవుతున్నాయి. ఈ కారణంగా కొత్త దర్శకులు, రచయితలు ప్రయోగాలు చేస్తున్నారు. చిట్టి పొట్టి కథలతోనే ఆకట్టుకునేలా చెప్తున్నారు. అలాంటి కొన్నింటివాటి గురించి మాట్లాడుకుందాం.

### సినిమాబండి

'ఇండి సినిమా'కి నిర్వచనం ఏది అంటే... సినిమాబండిని చూపొచ్చు. చిత్తూరు, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో తీసిన ఈ చిత్రం అచ్చంగా చిన్న చిత్రం. చాలా తక్కువ వ్యయంతో తీశారు. కోటి రూపాయల ఖర్చు కూడా అయి ఉండకపోవచ్చు. చూసిన వారంతా 'మంచి' చిత్రంగానే అభివర్ణించారు. అందరూ ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. బాలీవుడ్ విమర్శకులు కూడా సినిమాబండి గురించి రాయడం అంటే విశేషమే కదా!

బాలీవుడ్‌లో వైవిధ్యమైన చిత్రాల దర్శకులుగా పేరొందిన రాజ్ నిడుమోరు, కృష్ణ డీకే తిరుపతికి చెందినవారే. వాళ్లు నిర్మించిన చిత్రమిది. కొత్త దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల చిన్న కథని ఎంచుకొని... దాన్ని హాస్యభరితంగా మలిచారని చెప్పాలి. ఒక ఆటో డ్రైవర్‌కి డిజిటల్ కెమెరా దొరుకుతుంది. దాన్ని అమ్మాల్సిందిగా తన మిత్రుడు ఫోటోగ్రాఫర్‌కిస్తే... దాంతో సినిమా తీయొచ్చు అంటాడు. ఆ మాటతో ఆటోడ్రైవర్‌కి తమ ఊళ్లోనే సినిమా తీయాలనే కోరిక పుడుతుంది.

చిత్ర నిర్మాణం గురించి కనీస అవగాహన లేని ఆ ఆటోడ్రైవర్, ఆ ఫోటోగ్రాఫర్ కలిసి ఎలాంటి సినిమా తీశారు, ఎలాంటి అవస్థలు పడ్డారనేది చిత్ర కథాంశం. ప్రతివారిలో ఒక ఫిలింమేకర్ ఉంటారని చెప్పడమే ఈ చిత్రం ఉద్దేశం. దీన్ని నెట్ ఫ్లిక్స్‌లో చూడొచ్చు.

### ఏక్ మినీ కథ

నిజానికి ఇది 'పెద్దలకు మాత్రమే' చిత్రం. ఇది మంచి చిత్రం అని ఎలాగూ అనలేం. కాకపోతే, కథా వస్తువుపరంగా వైవిధ్యమున్నది. ఎవరూ బహిరంగంగా మాట్లాడుకొని ఒక సమస్య గురించి చిత్రం తీయాలనుకోవడం సాహసమే. చాలా పొడుగ్గా ఉండే ఓ కుర్రాడు తన శరీరంలో అసలైన భాగం చిన్నగా ఉందని భావి

స్తాడు. ఆ ఆత్మన్యూనతతో పెళ్లి కూడా చేసుకోవద్దనుకుంటాడు. పెద్దలు కుదిర్చిన అమ్మాయికి తన సమస్య గురించి చెప్పి... పెళ్లి రద్దు చేసుకుందామనుకుంటాడు. ఒక పార్క్‌లో కలుద్దామని ఆ అమ్మాయికి చెప్తాడు. ఆరోజు వాలెంటైన్స్ డే అన్న విషయం మర్చిపోతాడు ఆ కుర్రాడు. వాళ్లు పార్కులో మాట్లాడుకుంటుండగానే భజరంగ్‌దళ్ సభ్యులు వచ్చి బలవంతంగా వారికి పెళ్లి చేస్తారు.

దాంతో, అతను శోభనం వాయిదా వేస్తుంటాడు. ఆ తర్వాత ఏమి జరిగింది అనేది కథ.

నిజానికి ఇలాంటి కథని బూతు లేకుండా చెప్పడం కష్టం. కొత్త దర్శకుడు, అలాగే ఈ సినిమా కథారచయిత మేర్లపాక గాంధీ ఆ విషయంలో చాలా వరకు గీత దాటలేదు. సాధారణ తెలుగు సినిమా ప్రేమకథలా చెప్పే ప్రయత్నం చేశారు. అయితే, దీనిని ఆసక్తికరంగా చెప్పలేకపోయారు. ఆరంభం బాగున్నా... కథనం గతి తప్పింది.

గతేడాది కలర్ ఫోటో సృష్టించిన సంచలనం ఇంకా ఎవరూ మరిచిపోలేదు. ఆ చిత్రంతోపాటు ఉమామహేశ్వర ఉగ్రరూపస్య, మిడిల్ క్లాస్ మెలోడీస్ వంటి చిత్రాలు కూడా బాగా ఆకట్టుకున్నాయి. ఈ ఏడాది అలాంటి మెరుపులు ఎన్ని ఉంటాయో చూడాలి.






UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io